మన
# నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL / 25 / A4284

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 77 | 11 బుధవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



02

## తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

● నిధుల్లో కోత.. ఫెడరలిజంపై దాడే... ● సొమ్ములు మావి... గొప్పలు మీవా.? ● ప్రతిసారి మేమిచ్చాం, మేము తెచ్చాం కాదు ● అది తెలంగాణ ప్రజల సొమ్ము ● తెలంగాణ కేంద్రానికి ఇచ్చేది 1,33,208 కోట్లు... ● కేంద్ర పథకాలతో కలిపి ఇచ్చింది 51 వేల కోట్లు మాత్రమే. ● వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం

## అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ

● మన వ్యవసాయాన్ని ముంచేయడం ఖాయం
● వస్త్ర పరిశ్రకు కూడా కోలుకోలేని నష్టం
● ఎక్స్ వేదికగా మల్లికార్జున ఖర్గే విమర్శలు

02





## ఇప్పుడు కెనడా వంతు వచ్చింది

### ఇరుదేశాల మధ్య వంతెనపై ట్రంప్ పేచీ

**వాషింగ్టన్,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

కెనడాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. ఇప్పటివరకు అమెరికా నుంచి పొందిన అన్ని ప్రయోజనాలకు ప్రతిఫలంగా తిరిగి తమకు మూల్యం చెల్లించాలని.. లేదంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ నుంచి పొందిన వాటికి పూర్తి పరిహారం చెల్లించేవరకు కెనడాలోని ఒంటారియో ప్రావిన్స్ ను అమెరికాలోని మిచిగాన్‌తో కలిపే గోర్డీ హోవే అంతర్జాతీయ వంతెన ను బ్లాక్ చేస్తామని బెదిరించారు. 2014 లో అప్పటి అమెరికా అధ్యక్షుడు ఒబామా తెలివి తక్కువగా ఆలోచించి ఈ వంతెన నిర్మాణానికి కావల్సిన మినహాయింపులు ఇచ్చారని ట్రంప్ విమర్శించారు. వంతెన నిర్మాణానికి అయిన ఖర్చులో సగమైనా అమెరికాకు చెల్లించాలని, లేదా వంతెనపై ఇరుదేశాలకు సమాన యాజమాన్య హక్కులు కలిగి ఉండేలా చర్యలు తీసుకోవాలని కెనడాకు సూచించారు. వాణిజ్య ఒప్పందాల విషయంలో ఇరుదేశాల మధ్య ఇటీవల తలెత్తిన విభేదాల గురించి ట్రంప్ మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా తమ దేశం నుంచి పాల ఉత్పత్తులను దిగుమతి చేసుకోవడానికి కెనడా వసూలు చేస్తున్న సుంకాలు ఆమోదయోగ్యమైన రీతిలో లేవని ట్రంప్ మండిపడ్డారు.

## సాగునీటి ప్రాజెక్టులు, అంతర్ రాష్ట్ర వివాదాలపై చర్చ

● పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్
● శాశ్వతంగా ఎత్తివేసేలా నిర్ణయం తీసుకోవాలి
● కేంద్రమంత్రి సిఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం సమావేశమయ్యారు. మిగతా 2లో




## స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం

### నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ తదితర పార్టీలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై విపక్ష ఎంపీలు అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. మంగళవారం మధ్యాహ్నం కాంగ్రెస్ ఎంపీలు లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు నోటీసులు అందజేశారు. అవిశ్వాసం నోటీసులపై 119 మంది ఎంపీలు సంతకాలు చేశారు. కాంగ్రెస్, డీఎంకే, ఎస్పీ ఎంపీలు సంతకాలు చేసిన వారిలో ఉన్నారు. అయితే ఇండియా కూటమిలోని కొన్ని పార్టీలు అవిశ్వాసం నోటీసులపై సంతకాలు చేసేందుకు ఒప్పుకోలేదు. ఈ అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇచ్చేందుకు టీఎంసీ నిరాకరించింది. మిగతా 2లో



## ఎన్నికల సంఘం విచారణ జరపాలి

● మహదేవప్ప మృతికి రేవంత్‌దే బాధ్యత ● రేవంత్ రెండేళ్లుగా ఏమీ చేయకుండా తనపై విమర్శలా ● మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి సీఎం రేవంత్ బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కిషన్ రెడ్డి కోరారు. అతను అర్థాంతరంగా ఎందుకు ఆత్మహత్య చేసుకున్నాడన్న దానిపై అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తలాతోకా లేకుండా రేవంత్ మాట్లాడు తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రెండేళ్లుగా మాటలతో కాలయాపన చేశారని.. ఏం చేస్తారో చేతల్లో చూపించాలన్నారు.



02

## రాష్ట్రపతి వద్ద 42శాతం రిజర్వేషన్ల బిల్లు

ఎంపి ఈటెల ప్రశ్నకు కేంద్రం సమాధానం

## అర్జున్ టెండూల్కర్ వివాహం

కుటుంబంతో కలిసి ప్రధానిని ఆహ్వానించిన సచిన్

రాష్ట్రపతి, రాహుల్, అమిత్ షాలకు కూడా ఆహ్వానం

02



## తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

● 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో పోలింగ్
● భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
● అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పోలీసుల భద్రత
● మక్తల్ ఆరోవార్డు బిజెపి అభ్యర్థి ఆత్మహత్యతో ఎన్నిక వాయిదా

**హైదరాబాద్,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణ రాష్ట్రంలో బుధవారం మున్సిపల్ ఎన్నికలు జరుగ నున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అయితే...నారాయణపేట్ జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో ఆరోవార్డు ఎన్నికను రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. బీజేపీ అభ్యర్థి ఎరుకలి మహదేవ్ ఆత్మహత్యతో ఎన్నికను రద్దు చేస్తున్నట్టు తెలిపింది. ఎన్నికలకు ఒక్క రోజు ముందే అభ్యర్థి ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపుతోంది. ఘటనా స్థలానికి వచ్చిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మిగతా 2లో




## ఓటమి భయంతోనే మహదేవప్పకు బెదిరింపులు

### కాంగ్రెస్ అరాచకాలకు పరాకష్ట అన్న బండి



**హైదరాబాద్,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

మున్సిపల్ ఎన్నికల వేళ నారాయణపేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీలో భారతీయ జనతా పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, గిరిజన బిడ్డ ఎరుకల మహదేవప్ప ఆత్మహత్య చేసుకొవడం తీవ్ర కలకలంగా మారింది. మాఫియా రాజకీయాలు, అహంకార ధోరణి తట్టుకోలేకే మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఆత్మహత్యపై బీజేపీ నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. మహదేవప్ప ఆత్మహత్య చేసుకోవడం తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. ఇది అత్యంత బాధాకరమైన ఘటన అని, మహదేవప్ప కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మహదేవప్పది ఆత్మహత్య కాదు కాంగ్రెస్ చేసిన హత్య అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ’ఓటమి భయంతోనే బెదిరింపులు, అరాచకాలకు పాల్పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీని రాళ్లతో కొట్టే పరిస్థితి రాబోతోంది. మా సహనాన్ని పిరికితనంగా భావిస్తారా?. ఎన్నికల తరువాత కాంగ్రెస్‌పై యుద్ధం చేయబోతున్నాం. బీఆర్ఎస్ అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన చరిత్ర బీజేపీ కార్యకర్తలది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే రోజులొచ్చాయి. బీజేపీ కార్యకర్తలారా.. ధైర్యంగా ఉండండి, నాయకత్వం మీకు అండగా ఉంది. మహదేవప్ప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు బయలుదేరారు.

మొదటిపేజీ తరువాయి

# అర్జున్ టెండూల్కర్ వివాహం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్

:క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ పెళ్లికి కుటుంబంతో కలసి ప్రధానిని కలసి ఆహ్వానం అందించారు. తన స్నేహితురాలు సానియా చందోక్‌ను అతడు వివాహం చేసుకోబోతున్నాడు. మార్చి 5న ముంబైలో వీరి పెళ్లి జరగనుంది. ఈ నేపథ్యంలో సచిన్ తన కుటుంబంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మంగళవారం కలిశారు. అర్జున్ టెండూల్కర్- సానియా చందోక్ వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా తీసిన ఫొటోలను సచిన్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, హోంమంత్రి అమిత్ షా, విపక్ష నేత రాహుల్‌ను కూడా కలసి ఆహ్వానాలను అందచేశారు. ఈ భేటీలో అర్జున్‌తో పాటు సచిన్ భార్య అంజలి, కుమార్తె సారా కూడా పాల్గొన్నారు. ముంబైకి చెందిన వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే సానియా. ఆమె కూడా వ్యాపారవేత్తే. ముంబైలో మిస్టర్ పాస్ పెట్ స్పా సంస్థను నడుపుతోంది. చాలా ఏళ్ల నుంచి సచిన్ కుమార్తె సారాతో సానియాకు అనుబంధం ఉంది. దేశవాళీ క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్న అర్జున్ టెండూల్కర్ ఇటీవల ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ నుంచి లక్నో సూపర్ జెయింట్స్‌కు ట్రేడ్ ద్వారా మారిన సంగతి తెలిసిందే. గోవా తరఫున ఆడుతున్న అర్జున్ ఫాస్ట్ బౌలర్‌గా, లోయర్ ఆర్డర్ బ్యాటర్‌గా రాణిస్తున్నాడు. 2022లో రంజీ ట్రోఫీలో గోవా తరఫున అరంగేట్రంలోనే శతకం బాదడం విశేషం. తొలి ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లోనే సెంచరీ సాధించిన తన తండ్రి సచిన్ ఘనతను అర్జున్ తిరగరాశాడు.

మొదటిపేజీ తరువాయి

# తెలంగాణలో నేడు మున్సిపల్ ఎన్నికలు

ఇకపోతే ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో తమకు కేటాయించిన బూతలకు చేరుకున్నారు. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల పరిధిలో బుధవారం పోలింగ్ జరగనున్నది. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ పక్రియ ప్రారంభంకానున్నది. సాయంత్రం 5 వరకు పోలింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. ఈ నెల 13న ఓట్ల లెక్కింపుతో ఫలితాలు వెల్లడికానున్నాయి.. ఆ రోజే నగర, పట్టణ ప్రజానీకం ఎవరి వైపు మొగ్గు చూపిందనే ఉతంఠకు తెరపడనున్నది. జిల్లాలవారీగా ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాల నుంచి బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామగ్రిని ఆయా పోలింగ్ కేంద్రాలకు మంగళవారం తరలించారు. ఎన్నికల సిబ్బంది ఇప్పటికే తమకు కేటాయించిన కేంద్రాలకు వాహనాల్లో వెళ్లారు. ఎన్నికలు జరిగే పురపాలికల్లో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. అలాగే సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భారీ భద్రత ఏర్పాటు చేశారు.బ్యాలెట్ బాక్సులు, పత్రాలను పోలీస్ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి రాష్ట్రంలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు తరలించారు. అక్కడి నుంచి మంగళవారం ప్రతి పోలింగ్ కేంద్రానికి తరలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి అకడ సీసీ కెమెరాలు, వెబ్ కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాల్లో ఏదైనా ఒకటి వెంట తెచ్చుకోవాల్సి ఉంటుంది. 11న జరుగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని ఇప్పటికే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. పోలింగ్ పక్రియ కోసం సిబ్బంది నియామకం, వారికి అందించిన శిక్షణపై సమీక్షించారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. డిజపి కూడా పోలీస్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

# పిఎంజిఎస్‌వై నిధుల మంజూరుకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపండి సిఎస్ కె. రామకృష్ణా రావు

హైదరాబాద్,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్

ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన నాలుగవ దశలో భాగంగా రాష్ట్రంలో రోడ్ కనెక్టివిటి లేని 227 ఆవాసాల్లో 642 కిలోమీటర్ల మేర రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేడు డా. బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో పీ.ఎం.జి.ఎస్.వై 4 వ దశ పనుల మంజూరుకై పంపే ప్రతిపాదనలపై రాష్ట్ర స్థాయి స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శి ఎన్. శ్రీధర్ లతోపాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ రామకృష్ణా రావు మాట్లాడుతూ, పీ.ఎం.జి.ఎస్.వై లో భాగంగా ఇప్పటి వరకు మూడు దశలలో రాష్ట్రానికి మంజూరైన రహదారులు, వంతెనల నిర్మాణ పనులను పూర్తి చేశామని, ఈ పథకం నాలుగవ దశ క్రింద రాష్ట్రంలో పక్కా రహదారులు లేని 227 ఆవాసాలల్లో 642.23 కిలోమీటర్ల రహదారుల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. అయితే, వీటిలో, 34 పనులకు గాను 148 కిలోమీటర్లకు అటవీ శాఖ అనుమతులు పొందాల్సి ఉందని, ఈ మార్గాల్లో బ్రిడ్జిల నిర్మాణ పనులకు సంబంధించి మరో వారం రోజుల్లో డీపీఆర్ లను పూర్తి చేస్తామని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

# స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం

## అవిశ్వాస తీర్మానంపై చర్చలో విధులకు దూరం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ పూర్తయ్యేంత వరకూ సభకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నారు. స్పీకర్‌ను తొలగించాలంటూ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ సెక్రటరీకి కాంగ్రెస్ నోటీసు ఇచ్చిన నేపథ్యంలో ఓం బిర్లా ఈ నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో రాహుల్ గాంధీకి స్పీకర్ అవకాశం ఇవ్వలేదని, నిలదీసిన 8 మంది ఎంపీలపై సస్పెన్స్ వేటువేశారని విపక్షాలు తప్పుపడుతున్నాయి. విపక్షానికి చెందిన మహిళా ఎంపీలు దాడికి ప్రయత్నిస్తారనే సమాచారంతో ప్రధాని ప్రసంగం లేదని సభాపతి స్థానం నుంచి ఓం బిర్లా ప్రకటించడం, మహిళా ఎంపీలపై తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన బీజేపీ ఎంపీపై స్పీకర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఈ క్రమంలో 118 మంది సభ్యుల సంతకాలతో మంగళవారం ఉదయం లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు విపక్షాలు అవిశ్వాస తీర్మానం నోటీసు అందజేశాయి. కాగా, దీనికిముందు అధికార పార్టీకి తలొగ్గి తమపై నిరాధారమైన ఆరోపణలు చేశారంటూ ఓం బిర్లాకు రాసిన లేఖలో కాంగ్రెస్ మహిళా ఎంపీలు నిరసన తెలిపారు.

# తెలంగాణపై కేంద్రం ఆర్థిక వివక్ష

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్

కేంద్ర ఆర్థిక విధానాల వల్ల దేశానికి అధికంగా ఆదాయం సమకూరుస్తున్న దక్షిణాది రాష్ట్రాలు అన్యాయానికి గురవుతున్నాయని, ఇది కేవలం ఆర్థిక వివక్షే కాదు, రాజకీయ ఉద్దేశంతో కూడిన వివక్ష అని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా విమర్శించారు. వికసిత్ భారత్ అనే నినాదం ఇస్తూ దేశ అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, దక్షిణాది రాష్ట్రాల పట్ల ముఖ్యంగా తెలంగాణ విషయంలో స్పష్టమైన వివక్ష, నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. 2018-19 నుంచి 2022-23 వరకు ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వసూలు చేసిన మొత్తం పన్నులు రూ.90.80 లక్షల కోట్లు అయితే, ఇందులో దక్షిణాది రాష్ట్రాల నుండే పావుభాగానికి పైగా రూ. 22.86 లక్షల కోట్లు వచ్చాయన్నారు. అయినప్పటికీ, ఈ స్థాయిలో ఆదాయం ఇచ్చిన దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చిన నిధులు మాత్రం కేవలం 16.3 శాతం మాత్రమేనని గణాంకాలు చెబుతున్నాయి. ఇది ఆర్థిక సమాఖ్య స్ఫూర్తికి పూర్తి విరుద్ధం అని మంత్రి వ్యాఖ్యానించారు.పన్నులు చెల్లించిన ప్రతి రూపాయికి తిరిగి వచ్చే నిధులను పోల్చితే కేంద్రం పాటిస్తున్న ద్వంద్వ వైఖరి బయటపడుతుందని మంత్రి తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలకు రూపాయికి సగటున 30 పైసలు ఇస్తూ, ఇదే సమయంలో బీహార్, ఉత్తరప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూ.1కి రూ.4 చొప్పున ఇస్తున్నారని, ఇది ఆర్థిక అసమతుల్యతను పెంచడమే కాకుండా, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య విభేదాలను సృష్టించే ప్రమాదకర ధోరణి అని హెచ్చరించారు. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ వసూళ్లు చేసే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారిందని మంత్రి ఆరోపించారు. కేంద్రం చెప్పుకునే వికసిత్ భారత్ విధానం అంటే ఇదేనా అని మంత్రి ప్రశ్నించారు. డిసెంబర్ లో జరిగిన పార్లమెంట్ సమావేశాలలో అడిగిన ప్రశ్నకు సమాధానంగా 2024-25 లో తెలంగాణ రాష్ట్రం నుండి 1,33,208 కోట్ల పన్నులు వసూలు అయితే.. కేంద్రం నుండి రాష్ట్రానికి కేంద్ర పన్నుల రూపంలో 27,050 కోట్లు, కేంద్ర గ్రాంట్ల రూపంలో 7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిక పథకాల రూపంలో 16,762 కోట్లు మొత్తంగా 51,725 కోట్లు విడుదల చేసినట్టు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి సమాధానం చెప్పారని ఈ సందర్భంగా మంత్రి వివరించారు. 'పథకాల రూపంలో వచ్చిన నిధులను కూడా కలిపితేనే ఈ మొత్తం వస్తోంది. స్వేచ్ఛగా వినియోగించుకునే నిధులు మాత్రం మరింత తక్కువ' అని మంత్రి వివరించారు. జీఎస్టీ సవరణల కారణంగా తెలంగాణ రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోందని మంత్రి తెలిపారు. ఇక 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం÷-ర దెబ్బతిన్నదని విమర్శించారు. రంగాలవారీగా, రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కత్తెర పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు.ఇది కేవలం లెక్కల విషయం కాదు. ఇది కేంద్రంలో ఉన్న పాలకుల రాజకీయ ఆలోచనల ఫలితం. బలమైన రాష్ట్రాలను బలహీనపరచి, ఆర్థికంగా ఆధారపడేలా చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పార్టీ అస్థిత్వాన్ని నిలబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే దక్షిణాది రాష్ట్రాలకు ముఖ్యంగా తాము అధికారంలో లేని రాష్ట్రాలకు తక్కువ నిధులు విడుదల చేసి, వారి కుంచిత స్వభావాన్ని చూపెడుతున్నారని అన్నారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్రాలు భాగస్వాములే కాని, కేంద్రం దయాధర్మాలపై ఆధారపడేవి కావని మంత్రిగారు స్పష్టం చేశారు. దేశ సమగ్ర అభివృద్ధి సాధించాలన్న, కేంద్రం చెప్పుకుంటున్న వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవాలన్నా, అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరగాలని, ముఖ్యంగా ఆదాయం సమకూర్చే రాష్ట్రాలపై వివక్ష మానుకోవాలని ఈ సందర్భంగా కేంద్రాన్ని మంత్రి కోరారు. తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహించే బిజెపి ఎంపీలు మరియు కేంద్ర మంత్రులు కూడా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడు ప్రశ్నించకపోగా, రాష్ట్రానికి అన్ని తెచ్చాం, ఇన్ని చేశాం, రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందనట్లు మాట్లాడటం వారి పతనానికి నాంది. జాతీయ రహదారుల నిర్మాణాలను కూడా రాష్ట్రానికి విడుదల చేసే నిధుల ఖాతాలలో వేస్తున్న ఈ నాయకులు, వాటిని నిర్మించి మళ్లీ ప్రజల నుండే టోల్ చార్జీల రూపంలో వసూలు చేస్తున్న విషయాన్ని మరిచారా అని మంత్రి ప్రశ్నించారు. ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో భారీగా ఖర్చు చేస్తోందని, కానీ కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అడ్డంకిగా మారుతోందని మంత్రి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఈ యూనియన్ బ్జడెట్ లో చేర్చాల్సిందిగా చేసిన ప్రతిపాదనలలో ఒక్కటి కూడా మంజూరు చేయలేదని, ఇప్పటికైనా తెలంగాణను రాజకీయంగా శిక్షించే బ్జడెట్‌లు ఇక మానుకోని, ఫెడరలిజాన్ని గౌరవించి, తెలంగాణకు న్యాయమైన వాటా ఇవ్వాలని, లేకపోతే వికసిత్ భారత్ ఒక నినాదంగానే మిగిలిపోతుందని, నిజమైన అభివృద్ధి సాధ్యం కాదని మంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి నాయకులు కూడా తెలంగాణకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటాకోసం కేంద్రంతో పోరాడటానికి మాతో కలిసి రావాలని మంత్రి కోరారు.

మొదటిపేజీ తరువాయి

# సాగునీటి ప్రాజెక్టులు, అంతర్ రాష్ట్ర వివాదాలపై చర్చ

ఏపీలోని వివిధ సాగునీటి ప్రాజెక్టుల అనుమతులు, ఆర్థిక సాయం, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల భవిష్యత్, తాగునీటి భద్రతకు ఇవి ఎంతో ముఖ్యమని సీఎం వివరించారు. వివిధ ప్రాజెక్టులకు కేంద్ర సాయంపై పెండింగ్‌లో ఉన్న అంశాలతో పాటు, అంతర్రాష్ట్ర నీటి వివాదాల పరిష్కారంపైనా ముఖ్యమంత్రి సవివరంగా చర్చించారు. సీఎం చంద్రబాబు ఈ భేటీలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్య అంశాలను ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టుపై ఉన్న స్టాప్ వర్క్ ఆర్డర్‌ను శాశ్వతంగా ఎత్తివేసేలా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ ఆర్డర్ వల్ల ప్రాజెక్టు అమలులో తీవ్ర అవరోధాలు ఏర్పడుతున్నాయని వివరించారు. పోలవరం కుడి, ఎడమ ప్రధాన కాలువల సామర్థ్యం పెంపు వల్ల పెరిగిన వ్యయాన్ని రీయింబర్స్‌మెంట్ చేయాలన్నారు. అలాగే ఫేజ్-ఎవి పనులకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఫేజ్-ఎవిలో భూసేకరణ, పునరావాసం, రక్షణ కట్టలు వంటి పనులు చేపట్టాల్సి ఉందని, దీనికి అదనంగా సుమారు రూ.32,000 కోట్ల నిధులు అవసరమని ముఖ్యమంత్రి తెలిపారు.÷రిళిదావరి వరద జలాలను వర్షాభావ ప్రాంతాలకు తరలించే లక్ష్యంతో ప్రతిపాదిత పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుపైనా చర్చ జరిగింది. తాగు, సాగునీరు, పరిశ్రమల అవసరాలు తీర్చే కీలక ప్రాజెక్టుగా చెప్పుకొచ్చారు సీఎం. జాతీయ నదుల అనుసంధాన విధానంలో భాగంగా దీనికి అనుమతులు మంజూరు చేసి సాంకేతిక, ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్-ఒడిశా మధ్య వంశధార నీటి వివాదం పరిష్కరించాలని కోరారు. వంశధార నీటి వివాద ట్రిబ్యునల్ (వీడబ్ల్యుడీటీ) తుది నివేదికను వెంటనే గెజిట్‌లో ప్రచురించాలని, దీని ఆధారంగా నేరడి బ్యారేజ్ నిర్మాణానికి మార్గం సుగమం చేయాలని ముఖ్యమంత్రి విన్నవించారు. గోదావరి జలాల పంపకంపై ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య కొనసాగుతున్న వివాదంపై కూడా చర్చించారు. ఈ వివాదం పరిష్కారం కోసం గోదావరి నీటి వివాదాల ట్రిబ్యునల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు సీఎం. ఎగువ కృష్ణాపై కర్ణాటక ప్రభుత్వం అల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపునకు చేపట్టిన చర్యలపై సీఎం తీవ్ర అభ్యంతరం తెలిపారు. అల్మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు వచ్చే దిగువ ప్రవాహ జలాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

# స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాసం నోటీసులు ఇచ్చిన కాంగ్రెస్ తదితర పార్టీలు

సభలో తాము మాట్లాడేందుకు స్పీకర్ ఓం బిర్లా అనుమతించడం లేదంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. తాజా బడ్జెట్ సమావేశాల సందర్భంగా 8 మంది ప్రతిపక్ష పార్టీల ఎంపీలపై సస్పెన్షన్ వేటు పడింది. భారత్-చైనా ఉద్రిక్తతలకు సంబంధించి ఆర్మీ మాజీ చీఫ్ నరవణె అముద్రిత పుస్తకంలోని అంశాలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చర్చకు పట్టుబట్టిన నేపథ్యంలో ఎంపీలు నిరసనలకు దిగి సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ నేపథ్యంలోనే స్పీకర్ తీరుపై ఆగ్రహానికి గురైన కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి పూనుకుంది. సాధారణంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలంటే 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాలి. ఆ ప్రకారం బ్జడెట్ రెండో విడత సమావేశాల్లో అవిశ్వాస తీర్మనం సభలో చర్చకు వచ్చే అవకాశం ఉంటుంది. బ్జడెట్ తొలి విడత సమావేశాలు జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13న ముగియనున్నాయి. రెండో విడత సమావేశాలు మార్చి 9న ప్రారంభమై ఏప్రిల్ 2వ తేదీ వరకు కొనసాగనున్నాయి.

మొదటిపేజీ తరువాయి

# ఎన్నికల విచారణ జరపాలి

ఇచ్చిన మాటపై నిలబడే శక్తి లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే తన పేరును మార్చి పిలుస్తున్నారని ఫైర్ అయ్యారు. 'మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోండి.. మాకు అభ్యంతరం లేదు. కానీ.. మా తల్లి పెట్టిన పేరు మార్చడానికి మీరెవరు? మాపై వ్యక్తిగత విమర్శలు సరికాదు. మీకు దెయ్యాలు.. దేవతల్లా కనపడవచ్చు. మజ్లిస్‌తో మీరు కాపురం చేసినన్నాళ్లు.. మేం నిప్పులు పోస్తాం' అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో ఎంఐఎం ఎందుకు పోటీ చేయలేదని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. తాను ఎవ్వరికీ దత్తపుత్రుడ్ని కాదని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి మధ్య ఏవైనా విభేదాలుంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలో లాగడం ఎందుకని ప్రశ్నించారు. తన గురించి తప్పుగా మాట్లాడటం సరికాదన్నారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా కిషన్ రెడ్డి పేరు మారుస్తానని అంటున్నారని కేంద్ర మంత్రి మండిపడ్డారు. కేసీఆర్‌ను అరెస్ట్ చేస్తే కేంద్ర ప్రభుత్వం అడ్డురాకుండా చూసే బాధ్యత తనదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంక గాంధీ.. ఒక్క రోజూ కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడలేదని విమర్శించారు. తామెప్పుడూ బీఆర్ఎస్‌తో కలవలేదని తేల్చిచెప్పారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కలిసి పోటీ చేశాయని గుర్తుచేశారు. ఇప్పుడేమీ చేయలేక తనపై ఆడి పోసుకుంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? కిషన్ రెడ్డిదా.? అనేది తెలంగాణ సమాజం ఆలోచించాలన్నారు.

మొదటిపేజీ తరువాయి

# రాష్ట్రపతి వద్ద 42శాతం రిజర్వేషన్ల బిల్లు

## ఎంపి ఈటెల ప్రశ్నకు కేంద్రం సమాధానం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపు అంశం ఇప్పుడు కేంద్రం పరిధిలోకి చేరింది. రాష్ట్రంలోని విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాలు , స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుండగా, దీనికి సంబంధించిన కీలక అప్‌డేట్‌ను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా వెల్లడించింది. లోక్‌సభలో ఎంపీ ఈటల రాజేందర్ అడిగిన ప్రశ్నకు కేంద్ర సామాజిక న్యాయశాఖ మంత్రి బీఎల్ వర్మ లిఖితపూర్వక సమాధానం ఇస్తూ, తెలంగాణ శాసనసభ కార్యదర్శి నుంచి బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి రెండు బిల్లులు కేంద్రానికి అందాయని స్పష్టం చేశారు. ఈ బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్నాయని, కేంద్రం వీటిని క్షుణ్ణంగా పరిశీలిస్తోందని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల శాతం పెంచడం అనేది రాజ్యాంగ పరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున, రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన ఈ రెండు బిల్లులను కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ద్వారా రాష్ట్రపతి భవన్‌కు పంపడం జరిగింది. తెలంగాణలోని బీసీ వర్గాలకు సామాజిక న్యాయం చేకూర్చే క్రమంలో 42 శాతం కోటాను అమలు చేయాలన్న ప్రతిపాదనపై కేంద్రం వివిధ కోణాల్లో అధ్యయనం చేస్తోంది. ప్రస్తుతం ఈ బిల్లులు పరిశీలన దశలో ఉన్నాయని, తదుపరి చర్యలు రాష్ట్రపతి ఆమోదంపై ఆధారపడి ఉంటాయని మంత్రి వెల్లడించారు. ఈటల రాజేందర్ వేసిన ఈ ప్రశ్నతో బీసీ రిజర్వేషన్ల పెంపు పక్రియపై రాష్ట్రంలో నెలకొన్న సందిగ్ధతకు కొంత వరకు తెరపడినట్లయింది.

మొదటిపేజీ తరువాయి

# అమెరికా వాణిజ్య ఒప్పందం భారత్‌కు దెబ్బ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్

భారత్ అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోవడంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఈ ఒప్పందం భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని, రైతులు, పశువులు, వస్త్ర రంగాన్ని బలహీనపరుస్తుందని ఆయన ఆరోపించారు. ఈ ఒప్పందాన్ని ఆయన ప్రజా సంబంధాల ద్రోహంగా అభివర్ణించారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి 9న విడుదలైన వైట్‌హౌస్ ఫ్యాక్ట్ షీట్ ఫిబ్రవరి 6న భారత్- అమెరికా సంయుక్త ప్రకటనలో చేర్చని షరతులను వెల్లడించిందని ఖర్గే ఎత్తిచూపారు. రష్యా చమురు నిలిపివేయడానికి భారత్ నిబద్ధతను ప్రదర్శించడం వల్లే అదనంగా 25 శాతం సుంకాల్ని తొలగించినట్లు అమెరికా ప్రకటన పేర్కొంది. ఇది భారతదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ÷ారత్ అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి కేంద్రాన్ని అడిగినప్పుడు రష్యా చమురును నిలిపివేస్తున్నట్లు తమకు చెప్పలేదని ఖర్గే అన్నారు. అయితే ఈ ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బహిరంగంగా ట్వీట్ ద్వారా ప్రకటించాడు. రష్యన్ ఫెడరేషన్ చమురు కొనుగోలును నిలిపివేయడానికి భారతదేశ నిబద్ధతను అదనపు 25 శాతం సుంకాన్ని తొలగించడానికి ఒక షరతుగా జాబితా చేసినట్లు వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్ స్పష్టంగా చెప్పింది. దీన్నిబట్టి చూస్తే భారతదేశ సార్వభౌమత్వాన్ని హరించడానికి మోడీ ప్రభుత్వం అంగీకరించింది ఎందుకు? అని ఆయన ప్రశ్నించారు. ఈ ఒప్పందం వల్ల భారతదేశ వ్యవసాయం పూర్తిగా దెబ్బతింటుందని ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. పప్పుధాన్యాలు, జన్యుపరంగా మార్పు చేసిన (జిఎం) ఫీడ్, ఎండిన డిస్టిలర్ల ధాన్యాలు (డిడిజిలు) అంటే మొక్కజొన్న, సోయాబీన్స్.. ఇక పశుగ్రాసం కోసం ఎర్రజొన్నలను కూడా అమెరికా నుంచి దిగుమతి చేసుకునేటట్టు సైలెంట్‌గా ఇందులో చేర్చారని ఖర్గే ఆరోపించారు. దీని ఫలితం రెండు కోట్ల రైతులు, పశువుల పెంపకందారులు నష్టోపోవచ్చని ఖర్గే హెచ్చరించారు. భారతదేశ చరిత్రలో మొదటిసారిగా.. ఒక ప్రభుత్వం మన వ్యవసాయాన్ని విదేశీ వస్తువులకు తలుపులు పూర్తిగా తెరిచింది. ఈ ఒప్పందంలో అదనపు ఉత్పత్తులు అంటే.. అర్థం ఇదే. ఈ విషయం మనకు తెలుసు. ఫిబ్రవరి 9న కొత్తగా విడుదల చేసిన వైట్ హౌస్ ఫ్యాక్ట్ షీట్‌లో 'పల్స్' అనే పదాన్ని సైలెంట్‌గా జోడించింది. అయితే ఫిబ్రవరి 6, 2026న జారీ చేసిన భారత్ ? అమెరికా సంయుక్త ప్రకటనలో ఇవి లేవు. మరోవైపు బంగ్లాదేశ్ అమెరికా పత్తి దిగుమతులకి సున్నా శాతమే పన్నులు విధించగా.. భారత్ 18 శాతం పన్నులు విధించడాన్ని ఖర్గే విమర్శించారు. 18 శాతం పన్నులు విధించడాన్న పెద్ద విజయంగా మోడీ ప్రభుత్వం చెప్పుకుంటోందని ఖర్గే ఆరోపించారు. అమెరికా భారత రైతుల కంటే బంగ్లాదేశ్‌ను ప్రోత్సహించి.. తన సొంత లాభాలను కాపాడుకుంది. తిరుపూర్, సూరత్‌వంటి వస్త్ర కేంద్రాలు 18 శాతం పన్నుల పరిధిలోకి రావడంతో భారతీయ వస్త్ర రంగానికి డబుల్ దెబ్బ తగిలింది. జాతీయ ప్రయోజనాలను, ఎగుమతి ఇంజిన్‌ను త్యాగం చేసే ప్రజా సంబంధాల ద్రోహమా అని ఖర్గే ఎక్స్ పోస్టులో ప్రభుత్వాన్ని విమర్శించారు.

# కరీంనగర్లో తిరుగులేని శక్తిగా బిజెపి...!

# - జనం గుండెల్లో బిజెపి!!

- కరీంనగర్ బల్దియా పై కాషాయ జెండా ఎగరడం ఖాయం...
- ఎంఐఎం తో కాంగ్రెస్ లోపాయి కారి ఒప్పందం...
మైనార్టీ ఓట్లతో ఎన్నికల్లో గట్టెక్కలనే ప్రయత్నం..
- కాంగ్రెస్, ఎంఐఎం , బిఆర్ఎస్ ల కు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

భారతీయ జనతా పార్టీ జనం గుండెల్లో ఉందని, వరుసగా రెండుసార్లు జరిగిన కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ కి బ్రహ్మరథం పట్టి, బండి సంజయ్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థులు మల్కా కొమరయ్య, అంజి రెడ్డిలను ఆశీర్వదించి గెలిపించారని, బిజెపి జనం గుండెల్లో ఉందనడానికి పార్లమెంటు, ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనమని., నేడు జరగబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా పట్టణ ప్రజలంతా బిజెపి వైపు ఉన్నారని, కార్పొరేషన్ ఫలితాల అనంతరం కరీంనగర్లో బిజెపి తిరుగులేని శక్తిగా అవతరించనుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. మంగళవారం రోజున కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ 11న జరిగే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి విజయ కేతనం ఎగురవేస్తుందని, కరీంనగర్ మేయర్ స్థానాన్ని కైవసం చేసుకుని, బల్దియా పై కాషాయ జెండా ఎగరవేసి తీరుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రెండేళ్లయిన నగరపాలక సంస్థ అభివృద్ధి గురించి పట్టించుకోని , కార్పొరేషన్ కు ఒక్క పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరుపై పట్టణ ప్రజలంతా ఆగ్రహంతో ఉన్నారన్నారు. గత కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచింది గుండు సున్న... నేడు ఈ ఎన్నికల్లో 40 సీట్లు గెలుస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటనలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, గడిచిన రెండేళ్లలో ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదనే భావన ప్రజల్లో ఏర్పడిందన్నారు. అందుకే మున్సిపల్ కార్పొరేషన్ లో గట్టెక్కడానికి చీకటి స్నేహితులు ఎంఐఎం తో లోపాయి కారి ఒప్పందం చేసుకొని , మైనార్టీ ఓట్లతో గట్టెక్కడానికి తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. ఎంఐఎం, కాంగ్రెస్ కలిసి కరీంనగర్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలనే ఆశతో అనేక రాజకీయ డ్రామాలు చేస్తుందన్నారు. అలాగే బి ఆర్ ఎస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేయడం దండగని, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే కరీంనగర్ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. నేడు అధికారంలో లేని బి ఆర్ ఎస్ కు ఓటు వేసి ప్రజలు నష్టపోవద్దని, డివిజన్ అభివృద్ధిని ప్రమాదంలోకి నేట్టవద్దన్నారు. గతంలో కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు నగరపాలక సంస్థ అధికారాలను అప్పగించిన కరీంనగర్కు ఓరగా బెట్టిందేమీ లేదన్నారు. అందుకే నేడు జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ , ఎంఐఎం, బిఆర్ఎస్ లకు తగిన బుద్ధి , గుణపాఠం చెప్పాలన్నారు. కరీంనగర్ అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్రంలోని మోదీ



ప్రభుత్వం కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ హోదా ఇచ్చి , వేలకోట్ల నిధులను అందించిందన్నారు. స్మార్ట్ సిటీ నిధులతోనే కరీంనగర్ పట్టణ రూపురేఖలు మారాయన్నారు. కరీంనగర్ అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కట్టుబడి ఉన్నారన్నారు. కరీంనగర్ భవిష్యత్తు , అభివృద్ధి కోసం బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ముస్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నేడు జరిగే పోలింగ్ ప్రక్రియని సజావుగా ప్రశాంతంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు





**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 09**

యాదాద్రి భువనగిరి జిల్లా మంగళవారం చౌటుప్పల్, పోచంపల్లి ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించారు.మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బంది కి ఎన్నికల సామాగ్రి పంపిణి నిమిత్తం మెటీరియల్ పంపిణి ప్రక్రియను, భోజనం,ఏర్పాట్ల ను పరిశీలించి తగుసూచనలు చేశారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని, లైటింగ్,త్రాగునీరు,లంచ్, డిన్నర్ ఏర్పాట్లు బాగుండాలని, సిబ్బందిని,బ్యాలెట్ బాక్సులు,బ్యాలెట్ పేపర్లు పోలింగ్ కేంద్రాలకు చేర్చుటగాను ఎస్కార్ట్ వాహనంతో వెళ్లాలని,బ్యాలెట్ బాక్స్ లు సరిగ్గా ఉన్నాయా లేవో సరిచూసుకోని సిబ్బందికి ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.పకడ్బందీగా పోలింగ్ జరగాలి,దానికి అనుగుణంగా జిల్లాలోని 6 మున్సిపాలిటీలో అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు.పోలింగ్ సిబ్బంది కూడా పోలింగ్ కేంద్రానికి సంబంధించి అన్ని సామగ్రిని ఇక్కడే పరిశీలించి జాగ్రతగా పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలి అన్నారు.రేపు ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియని ప్రారంభించాలి.ఈ రోజు రాత్రి పోలింగ్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.ఓటర్ లు కూడా ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి,ఈ మున్సిపల్ క్ష ఎన్నికల్లో కూడా మన జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు చేయాలి అని అన్నారు.ప్రతీ పోలింగ్ స్టేషన్ లో జరుగుతున్న పోలింగ్ తీరు ను నిశితంగా పరిశీలించాలని.ఏమైనా సమస్య లు గమనిస్తే.వెంటనే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం పరిశీలన

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-10 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన పంపిణీ కేంద్రాన్ని పెద్దపల్లి డిసిపి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు అలాగే ఎన్నికల శాంతియుతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు బాధ్యత విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ, సీఐ, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది ఉన్నారు..







# అవిశ్వాస తీర్మనంపై చర్చకు ఒకరోజు కేటాయింపు

## చర్చ రోజు 50మంది మద్దతు ఉండాల్సిందే

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షం సిద్ధమైంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రసంగానికి అనుమతించనందుకు, కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబేపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా స్పీకర్‌పై ఓం బిర్లాపై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైంది. మరి ఈ అవిశ్వాస తీర్మానానికి సంబంధించి నియమనిబంధనలు ఇలావున్నాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 94(సీ) కింద లోక్‌సభ స్పీకర్ లేదా డిప్యూటీ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టొచ్చు. ఈ తీర్మానాన్ని సభ ఆమోదిస్తే స్పీకర్, లేదా డిప్యూటీ స్పీకర్ తమ పదవిని కోల్పోతారు. ఈ తీర్మానానికి సంబంధించి కనీసం 14 రోజుల ముందుగా నోటీసులు ఇవ్వాల్సి ఉంటుంది. లోక్‌సభ కార్యకలాపాల నిబంధనల ప్రకారం, లోక్‌సభ ఎంపీ ఎవరైనా ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టొచ్చు. ఇందుకోసం లిఖిత పూర్వకంగా లోక్‌సభ సెక్రెటరీ జనరల్‌కు ముందస్తు నోటీసు ఇవ్వాలి. ఆ తరువాత సభలో నిర్వహించాల్సిన కార్యకలాపాల జాబితాలో ఈ తీర్మానాన్ని చేరుస్తారు. దీనిపై చర్చకు ఒక తేదీని కేటాయిస్తారు. ప్రస్తుతం ఈ తేదీని డిప్యూటీ స్పీకర్ నిర్ణయించనున్నారు. ఇక నిర్ణీత తేదీన లోక్‌సభలో ఈ తీర్మానాన్ని ప్రవేశపెడతారు. ఆ సమయంలో సభలో ఉన్న కనీసం 50 మంది ఎంపీలు తీర్మానికి మద్దతు తెలిపితేనే ఓటింగ్‌కు మార్గం సుగమం అవుతుంది. లేకపోతే ఆదిలోనే ఇది వీగిపోతుంది. తీర్మానాన్ని సభ ఓటింగ్‌కు స్వీకరించాక ఎంపీలు మూజువాణీ ఓటు ద్వారా లేదా ఇతర ప్రత్యామ్నాయ ఓటింగ్ విధానాల్లో తమ అభిప్రాయాన్ని తెలియజేస్తారు. ప్రతిపక్షాల తీర్మానం కొన్ని నిబంధనలకు అనుగుణంగా ఉంటేనే డిప్యూటీ స్పీకర్ దాన్ని స్వీకరిస్తారు. అంటే ఎలాంటి సాంకేతిక, ఇతరత్రా లోపాలు ఉండకూడదు. తీర్మానంలో ప్రతిపక్షాలు పేర్కొన్న ఆరోపణలు స్పష్టంగా ఉండాలి. సభ్యుల వాదనలు, అభిప్రాయాలు, అన్వయాలు, అవమానకరంగా ఉండే వ్యాఖ్యలకు అవిశ్వాస తీర్మానంలో చోటు ఉండదు. ఇందుకు అనుగుణంగా ఉన్న తీర్మానాన్నే డిప్యూటీ స్పీకర్ స్వీకరిస్తారు. ఇక ఓటింగ్ రోజున సభలో ఉన్న మెజారిటీ ఎంపీలు అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా ఓటువేస్తేనే ప్రతిపక్షాల లక్ష్యం నెరవేరుతుంది. ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని ఎన్‌డీఏ కూటమికి 293 ఎంపీల మద్దతు ఉంది. ప్రతిపక్ష ఐఎన్‌డీఐఏ కూటమిలో 238 ఎంపీలే ఉన్నారు. దీంతో, అవిశ్వాస తీర్మానంపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.

# అత్యవసర శస్త్ర చికిత్సలు

**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 10, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు క్లిష్టమైన శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించి మరోసారి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించారు. సుల్తానాబాద్ మండలానికి చెందిన 50 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపు నొప్పితో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చింది. గైనకాలజీ వైద్యురాలు డాక్టర్ అనసూయ ఆ మహిళను పరీక్షించగా గర్భాశయ ముఖద్వారం వద్ద గడ్డ ఏర్పడినట్లు గుర్తించారు. పరిస్థితి అత్యవసరంగా ఉండటంతో వెంటనే శస్త్ర చికిత్స నిర్వహించి ఆ గడ్డను సురక్షితంగా తొలగించారు. ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ అనసూయతో పాటు డాక్టర్ రవళిక, డాక్టర్ స్వాతి పాల్గొన్నారు.ఇదే సమయంలో ఓదెల మండలానికి చెందిన 37 మరియు 41 సంవత్సరాల ఇద్దరు మహిళలు కుడివైపు కడుపు నొప్పితో బాధపడుతూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు స్కానింగ్‌తో పాటు ఇతర వైద్య పరీక్షలు నిర్వహించగా పిత్తాశయపు మెడ భాగంలో రాయి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ ఇద్దరు మహిళలకు అవసరమైన అన్ని ముందస్తు పరీక్షలు పూర్తిచేసి, ఆధునిక పద్ధతిలో సూక్ష్మ రంధ్రాల ద్వారా నిర్వహించే పిత్తాశయ తొలగింపు శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.ఈ శస్త్ర చికిత్సలను సూక్ష్మ రంధ్రాల శస్త్ర వైద్య నిపుణుడు డాక్టర్ అమర సింహా రెడ్డి ఆధ్వర్యంలో జనరల్ సర్జన్లు డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ రాము, డాక్టర్ రామమం, డాక్టర్ భవాని మరియు డాక్టర్ స్వాతి కలిసి విజయవంతంగా పూర్తి చేశారు. ఈ మూడు శస్త్ర చికిత్సలు విజయవంతంగా పూర్తైన సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఇలాంటి క్లిష్టమైన శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆయన తెలిపారు. అలాగే ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న నవజాత శిశు సంరక్షణ కేంద్రం సేవలు, గుండెకు సంబంధించిన ద్విమాన ఎకో పరీక్షలు, ఆధునిక సూక్ష్మ రంధ్రాల శస్త్ర చికిత్సలు, మూత్ర సంబంధిత వైద్య సేవలు, దంత చికిత్సల్లో భాగంగా రూట్ కెనాల్ సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ సేవల విషయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను సంప్రదించవచ్చని తెలిపారు.



# సీఎం కప్ లెవల్2 పోటీలలో కేపీఎస్ విద్యార్థుల ప్రతిభ

**కోరుట్ల,నేషనలిస్ట్ వాయిస్**

కోరుట్ల మినీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ లెవల్2 క్రీడా పోటీలలో కేపీఎస్ విద్యార్థులు సత్తా చాటారు వివిధ విభాగాలలో విజయం సాధించిన విద్యార్థులు చెస్ (బాలురు): గుజ్జెటి పూజిత్ శివమణి షటిల్ బ్యాడ్మింటన్ సింగిల్స్ శ్రీలక్ష్మి 2వ స్థానంషాట్‌పుట్ లో డి. మనసా 1వ స్థానం, టి. సహస్ర సింగ్ 2వ స్థానం400 మీటర్ల పరుగుపందెం లో మనసా 2వ స్థానంఖో-ఖో లో హేమ చార్వి, టి. తాసిని 1వ స్థానంకబడ్డీ లో ఎన్. తేజస్విని 2వ స్థానం లో విజేతలుగా నిలిచారని విజేతలను జగిత్యాల జిల్లా డీఈఓ కే.రాము మరియు కోరుట్ల ఎంఈవో గంగుల నరేషం చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు మరియు మెమెంటోలు అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ & కరెస్పాండంట్ గుజ్జెటి వెంకటేష్ తెలిపారు.



# ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

- సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి

**(నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 10, పినపాక ప్రతినిధి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం.ఫిబ్రవరి 12 వ తేదీ గురువారం జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఐటీసీ, బిపిఎల్ గేటు ముందు ఎస్కే పాషా అధ్యక్షతన గేటు మీటింగ్ ఏర్పాటు చేసారు.. సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులకు ఉరితాళ్లుగా బిగించుకుంటాయని అన్నారు... 1926లో బ్రిటిష్ వారిని ఎదిరించి సాధించుకున్న యూనియన్ పెట్టుకునే హక్కును బిజెపి ప్రభుత్వం రద్దు చేయటానికి శ్రీకారం చుడుతుందని.. ఈ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసేందుకు దేశంలో ఉన్న అన్ని కార్మిక రంగాల కార్మికుల కు 8 గంటల నుండి 12 గంటలకు పని భారం పెంచే ప్రమాదం ముంచి ఉందని అన్నారు.. సిఐటియు మండల కన్వీనర్ పాండవుల రామనాథం మాట్లాడుతూ.. కార్మికులకు గొడ్డలి పెట్టుగా మారిన ఈ నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ఫిబ్రవరి.12 న జరిగే దేశవ్యాప్త సమ్మెకు అన్ని రంగాల కార్మికులు ముందుండి కార్మిక చట్టాలను కాపాడుకునేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు,కాంట్రాక్ట్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎస్కే పాసా అధ్యక్షులు కే వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు,ఎం వెంకటరెడ్డి బి. గోపాల్ రావు ఐ టి సి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# భారీ వాహనాల వేగంతో దుమ్ము కాలుష్యం

## - నివారణ కోసం చర్యలు చేపట్టండి

(నేషనలిస్ట్ వాయిస్ ), ఫిబ్రవరి 10, పినపాక ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పట్టణంలోని కాళీమాత ఏరియా, గాంధీ నగర్ ప్రాంతాలలో సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు లారీలు జనావాస ప్రాంతాల నుండి అతివేగంగా ప్రయాణించడంతో విపరీతమైన దుమ్ము మరియు ధూళి రేగి, నేరుగా ప్రజల ఇళ్లలో కి చేరుతోందని, సింగరేణి అధికారులు వెంటనే నివారణ కోసం చర్యలు చేపట్టాలని పట్టణానికి చెందిన గడ్డం రాము మంగళవారం సింగరేణి యాజమాన్యాని కి విజ్ఞప్తి చేశారు. అనంతరం రాము విలేకరులతో మాట్లాడుతూ...బొగ్గు రవా ణా చేసే ప్రతి లారీపై తప్పనిసరిగా టార్పాలిన్ కవర్లు ఉండేలా చూడాలని,ప్రధాన రహదారిపై మరియు సి.ఎస్.పి. (జూ్రా) కాటా పరిసరాల్లో భారీ వాహ నాలను క్రమపద్ధతి లేకుండా నిలుపుదల చేయడంతో వాహనదారులు ప్రయాణి కులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మరోవైపు దుమ్ము పిల్లలు, వృద్ధులు తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులకు గురవుతున్నారని పేర్కొన్నారు. జనావాసాల మధ్య వాహనాల అతివేగం ప్రాణా పాయ స్థితిని కలిగిస్తోందని వ్యక్తం చేశారు. వాహనాల వేగాన్ని కఠినంగా నియంత్రించాలని, దుమ్ము రేగకుండా ప్రధాన రహదారిపై మరియు కాటా ప్రాంతాల్లో క్రమం తప్పకుండా నీటిని చల్లించాలన్నారు. రహదారిపై వాహనాలు నిలపకుండా, భారీ వాహనాల కోసం ప్రత్యేకంగా పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలనికోరారు. తమ విజ్ఞప్తి పై సింగరేణి అధికా రులు సానుకూలంగా స్పందించారని రాము మీడియాకు వెల్లడించారు.



# ఘనంగా ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ ఫిబ్రవరి-10 నేషనలిస్ట్ వాయిస్

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాలలో యంగ్ డైనమిక్ లీడర్ పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ జన్మదిన వేడుకలను పెద్దపెల్లి జిల్లా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ నీరటి శంకర్, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి స్వీట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నీరటి శంకర్ మాట్లాడుతూ జనహృదయనేత స్నేహశీలి మృదుస్వభావి ఎన్నో అటుపోట్లు ఎదుర్కొంటున్న పేదలకు అండగా నిలుస్తున్న నిరాడంబరుడు రానున్న రోజుల్లో ఉన్నత పదవులు, పొందాలని వారి కుటుంబానికి అష్టైశ్వర్యాలు దక్కాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దెల సంపత్, చీకట్ల రాజయ్య చొప్పరి రాయలింగు అరెపల్లి రాహుల్, రెడ్డి ఐలయ్య కనుకుంట్ల శీను, చొప్పరి శీను, చొప్పరి వెంకటేష్ కిరణ్, స్వామి, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..



# అమెరికాలో పట్టుబడ్డ ఎనిమిది మంది

## అందులో వరంగల్‌కు చెందిన సుహృత్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్

అమెరికాలో జార్జియా రాష్ట్రంలో మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఎనిమిది మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తెలుగు వ్యక్తి చాడ సుహృత్ రెడ్డి కూడా ఉండటం గమనార్హం. అట్లాంటా శివారు ప్రాంతాలైన శాండీ స్ప్రింగ్స్, డన్వుడీ పోలీసులు సంయుక్తంగా అండర్ కవర్ ఆపరేషన్ ఆపరేషన్ నిర్వహించిన వీరిని పట్టుకున్నారు. మానవ అక్రమ రవాణా, వ్యభిచార ముఠాలపై మానవ అక్రమ రవాణా లక్ష్యంగా జనవరి 29, 30వ తేదీల్లో ఆపరేషన్ శాండీ స్ప్రింగ్స్ గార్డియన్ పేరుతో అమెరికాలో పోలీసులు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. అట్లాంటాలోని పవర్స్ ఫెర్రీ రోడ్డు సమీపంలోని హోటళ్లలో ఈ సోదాలు నిర్వహించారు. అక్రమంగా లైంగిక కార్యకలాపాలకు పాల్పడటం, వ్యభిచారం కోసం సంప్రదించడం వంటి నేరాలు కింద 8 మందిని పట్టుకున్నారు. వీరిపై సొలిసిటేషన్ ఫర్ ఇల్లిసెట్ సెక్సువల్ యాక్ట్ కింద వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు గోప్యంగా ఉంచారు. కాగా, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు, ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలుగువారు ఇలాంటి నేరాల్లో పట్టుబడటం ఇప్పుడు ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అరెస్టయిన చాడ సుహృత్ రెడ్డిది తెలంగాణలోని వరంగల్‌గా తెలుస్తోంది. 2020లో కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన అతను ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాడు. 2022లో అమెరికాలోని అరిజోనా స్టేట్ ఆఫ్ యూనివర్సిటీలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై ఎంఎస్ పూర్తి చేసినట్లు సమాచారం. వ్యభిచారం కింద అతనిపై కేసు నమోదైంది. ఈ కేసు రుజువైతే ఏడాది పాటు జైలుశిక్షతో పాటు రూ.90 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉంది.

# ఈపీఎస్-95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ. 9,000 చెల్లించాలి

## టా ప్ర జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ డిమాండ్

కరీంనగర్,10 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్

ఆల్ ఇండియా యునైటెడ్ యాక్షన్ కమిటీ ఆఫ్ ఈపీఎస్ పెన్షనర్స్ అసోసియేషన్స్ పిలుపు మేరకు, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ (టా ప్ర) కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ధర్నా నిర్వహించారు. పట్టణంలోని ఈపీఎఫ్ కార్యాలయం ముందు పెన్షనర్లు తమ సమస్యల పరిష్కారం కోరుతూ నిరసన తెలిపారు. అనంతరం ఈపీఎఫ్ కమిషనర్ మొహమ్మద్ పసి ఉద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు.

### పెన్షనర్ల ప్రధాన డిమాండ్లు:

ధర్నాను ఉద్దేశించి టా ప్ర జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర ధరల దృష్ట్యా ఈపీఎస్-95 పెన్షనర్లు అత్యంత దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

కనీస పెన్షన్: పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ. 9,000లకు పెంచి, వెంటనే డీఏ (ణూా) విడుదల చేయాలి. గరిష్ట పెన్షన్: 2014లో తెచ్చిన పెన్షన్ వ్యతిరేక తీర్మానాన్ని రద్దు చేసి, అర్హులైన వారందరికీ గరిష్ట పెన్షన్ అందజేయాలి. లి వైద్యం & రవాణా: మానవతా దృక్పథంతో పెన్షనర్లకు ఉచిత వైద్యంతో పాటు రవాణా సౌకర్యం కల్పించాలి. లిప్రైవేటీకరణ నిలిపివేత: పెన్షన్ నిధులను ప్రైవేటీకరించే ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి.

### విజయవంతమైన నిరసన:

ఈ నిరసన కార్యక్రమంలో వివిధ పెన్షనర్ల సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిధుల మళ్లింపును అరికట్టి, రిటైర్డ్ ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

### పాల్గొన్న ముఖ్య నాయకులు:




ఈ కార్యక్రమంలో టా ప్ర జిల్లా కోశాధికారి ఇరువంటి తిరుమలయ్య, ఉపాధ్యక్షులు పుల్లెల మల్లయ్య, నల్ల ప్రభాకర్ రెడ్డి, బీఎస్ఎన్ఎల్ పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గర్రెపల్లి రాజమౌళి పాల్గొన్నారు. వీరితో పాటు ఈపీఎఫ్ బాధ్యులు ఏపీ జయరాజ్, ఆర్. గోపాల్ రావు, ఎం. కిష్టయ్య, టీ. పోచమ్మల్లు, ఏ. రకీత్, ఎం.ఎం.ఏ బేగ్, ఏ. మోహన్ రెడ్డి, ఎం. సుదర్శన చారి, ఎల్. బుచ్చయ్య, ఎండీ అబిద్ ఉస్మాన్, ఎండీ ఈ ప్రసాద్, హమీరుద్దీన్, ఎస్. అశోక్ రావు, వై. రాంరెడ్డి, బీ. మొగిలి, జే. లక్ష్మయ్య, ఐ. సుదర్శన్ చారి, ఓదెలు తదితరులు పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

# నేటినుంచి ఆర్ఆర్‌బి పరీక్షలు

విజయవాడ,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్

దేశ వ్యాప్తంగా ఉన్న రైల్వే రీజియన్లలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్ష బుధవారం నుచి ప్రారంభంకానుంది. ఇందుకు సంబంధించి మాక్ టెస్టులను రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు తాజాగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు డైరెక్ట్ లింక్ ద్వారా ఉచిత మాక్ టెస్ట్‌లు రాయవచ్చు. అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఎలాంటి పాస్‌వర్డ్ లేకుండా ఈ ఉచిత మాక్ టెస్టును ఉపయోగించుకోవచ్చు. 11, 12 తేదీల్లో ఆన్‌లైన్ విధానంలో ఆర్ఆర్‌బీ సెక్షన్ కంట్రోలర్ పరీక్షలు జరగనున్నాయి. ఈ మేరకు అడ్మిట్ కార్డులను సైతం ఇప్పటికే బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపరిచింది.కాగా భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వ శాఖ, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు దేశ వ్యాప్తంగా గల అన్ని రైల్వే జోన్లలో మొత్తం 368 పోస్టులతో సెక్షన్ కంట్రోలర్ పోస్టుల భర్తీకి ఈ నియామక పక్రియ చేపట్టింది. డిగ్రీతో ఈ నియామకాలను భర్తీ చేయనుంది. రామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ (సీయూఈటీ యూజీ 2026) పరీక్షకు సంబంధించి దరఖాస్తుల సవరణకు ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఇచ్చింది. దరఖాస్తుల్లో తప్పుల సవరణకు రేపటితో గడువు ముగియనుంది. ఇక సీయూఈటీ యూజీ ప్రవేశ పరీక్ష మే 11 నుంచి 31 మధ్య ఆన్‌లైన్ విధానంలో దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో జరగనుంది. ఈ పరీక్ష ద్వారా కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థల్లో 2026-27 విద్యాసంవత్సరానికి పలు యూజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 13 భాషల్లో 37 స్జబెక్టులకు ఈ పరీక్ష జరనుంది.

# ఎన్నికల ప్రాంతాల్లో నేడు సెలవు

## ఓటు హక్కు వినయోగించుకునే వెసులుబాటు

## ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు వర్తింపు

హైదరాబాద్,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బుధవారం పోలింగ్ రోజును సెలవుగా ప్రకటించింది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలోని ఫ్యాక్టరీలు, షాపులు, పరిశ్రమలకు సెలవు వర్తించనుంది. అంతేకాకుండా, మున్సిపాలిటీల పరిధిలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు ఈ సెలవు వర్తించనుంది. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో మాత్రమే ఈ సెలవు వర్తించనుంది. తెలంగాణ వ్యాప్తంగా ఒకే విడతలో మున్సిపల్ ఎన్నికలు జరుగనున్నాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరుగనుంది. మొత్తం 12,930 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలు, 16,301 బాలెట్ బాక్సులను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. రేపు (ఫిబ్రవరి 11) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న ఫలితాలను ప్రకటించనున్నారు. పోలింగ్ కోసం ఎన్నికల కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలింగ్ సమయంలో మద్యం షాపులు మూసేయడంతో పాటు, కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోనున్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# మాజీ సర్పంచ్ తార్య నాయక్ మృతి

## ఆర్థిక సాయం అందజేసిన యూత్ అసోసియేషన్

రామాయంపేట ఫిబ్రవరి 10 (నేషనలిస్ట్ వాయిస్ )

హవేలిఘన్పూర్, మండల పరిధిలోని కొచ్చేరుతండాకు చెందిన మాజీ సర్పంచ్ మూడవత్ తార్య నాయక్ (56) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం కన్నుమూశారు. ఆయన మృతి తండాలో విషాదం నింపింది. ఈ విషయం తెలుసుకున్న ఔరంగాబాద్ గంగానాయక్ తండా యూత్ అసోసియేషన్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 3,100 ఆర్థిక సాయాన్ని మృతుడి కుమారులు రమేష్, గణేష్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు నేనావత్ సూర్య నాయక్, ఉపాధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ.. తార్య నాయక్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొచ్చేరు తండా సర్పంచ్ చిన్యా నాయక్, ఉప సర్పంచ్ మదన్ నాయక్ మరియు యూత్ సభ్యులు పాల్గొని మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# ద్విచక్ర వాహనం పై తరలిస్తున్న గంజాయి పట్టివేత

(నేషనలిస్ట్ వాయిస్ ), ఫిబ్రవరి 10, పినపాక ప్రతినిధి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం మొండికుంట నుండి అశ్వాపురం మార్గం లో ద్విచక్ర వాహనం పై తరలిస్తున్న ఏడు కేజీల ఎండు గంజాయి ని మంగళవారం పట్టుకున్నారు..వివరాల్లోకి వెళ్తే... ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి.జనార్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ జి.గణేష్ ,ఈ ఎస్ కే.తిరుపతి ఆదేశాల మేరకు ఖమ్మం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్ ఐ.. సి హెచ్.శ్రీహరిరావు మరియు సిబ్బంది కలిసి మొండికుంట నుంచి అశ్వాపురం వెళ్ళే దారిలో ప్రధాన రహదారి పక్కన ఉన్నటువంటి కే వీ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న ఒక ద్విచక్ర వాహనం ను ఆపి తనిఖీ చేయగా దానిలో ఏడు కేజీల ఎండు గంజాయి లభ్యమైంది. ఇట్టి గంజాయి ని ఘూ1) బడేటి వెంకటేష్ వా/ూ క్రిష్ణ =/ూ తెల్లబెల్లి (సూర్యాపేట జిల్లా),ఘూ2) మోరుబోయిన గోపయ్య వా/ూ నాగరాజు =/ూ వెంగనాయకునిపాలెం(కృష్ణా జిల్లా) ఘూా లు ఒడిశా రాష్టం లోని మల్కాన్ గిరి నుండి హైదరాబాద్ కు తరలిస్తూ పట్టుబడ్డారు. తదుపరి విచారణ నిమిత్తం ఇట్టి గంజాయిని,ఒక ద్విచక్ర వాహనం ,ఒక సెల్ ఫోన్ మరియు ఇద్దరు ముద్దాయిలను ( వీటి మొత్తం విలువ రూ.4,60,000) మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ లో అప్పగించడమైనది.. ఈ తనిఖీలలో హెడ్ కానిస్టేబుల్ యం. ఎ.కరీం,కానిస్టేబుల్స్ సుధీర్, వెంకట్, వీరబాబు లు పాల్గొన్నారు.



# జన్నారంలో 278వ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ ఏకాగ్రీవ ఎన్నిక

జన్నారం 10 ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్)

సేవాలాల్ 278 వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జన్నారం మండలంలోని బంజారా సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా లాకవత్ నందులాల్ (చింతగూడ), కార్యదర్శిగా భూక్య సదాశింగ్ (బంగారు తండా), ఉపాధ్యక్షులుగా బోడ రవి నాయక్ (బంగారు తండా), భూక్య సంతోష్ (రూప్ నాయక్ తండ) సంయుక్త కార్యదర్శిగా జరుపుల ధర్మ నాయక్,సాంస్కృతిక కార్యదర్శిగా లావుడియా రమేష్,కోశాధికారిగా నూనావత్ భగవాన్ దాస్,లను ఎన్నుకున్నారు. అదేవిధంగా సలహాదారులుగా లాకావత్ సక్రు నాయక్ (కవ్వాల్ )బోడ శంకర్( లోతర్రె)పవార్ దినేష్ (కొత్తపేట )భూక్యనిర్మల రవీందర్ (హాస్టల్ తండా), గుగ్లావత్ సంగీత రవీందర్ (తిమ్మాపూర్) గోగులావత్ శంకర్ (ఇంధన్ పల్లి ) అజ్మీర కళావతి నందు నాయక్ (జన్నారం )లాకావత్ తిరుపతి,మాలవత్ ప్రేమ్ సింగ్,రాథోడ్ క లీ రామ్, భూక్య గోపాల్,బాధావత్ సుధాకర్,బానా వత్ జగదీష్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షునిగాఎన్నికైన లాకావత నందు నాయక మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుటకు ప్రతి ఒక్కరూ అన్ని విధాల సహకరించాలని కోరారు. అదేవిధంగా సేవాలాల్ మందిరాలను ప్రతి గ్రామంలో నిర్మించుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని దీనికి అన్ని రకాల సహాయ సహకారాలు అందించటానికి తాను ముందుంటానని తెలిపారు.





# నీలోఫర్ లో అరాచకం...!

- రోగుల బంధువుల నిలువు దోపిడి...
- హాస్పిటల్ లో ఎంట్రీ కావాలంటే కాసులు ఇవ్వాల్సిందే..
- డబ్బు లేకపోతే ఆన్ లైన్ లో వేయించుకుంటున్న ఘనాపాటీలు...
- ఇద్దరు సెక్యూరిటీలను తొలగించిన ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్...

**హైదరాబాద్ : నేషనలిస్ట్ వాయిస్**

పేదోనికి రోగం వస్తే పవిత్ర దేవాలయం అనుకొని ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే, రోగుల వద్ద ఆస్పత్రి సిబ్బంది అందిన కాడికి నిలువు దోపిడి చేస్తున్నారు. ఈ రకంగా పలుమార్లు కథనాలు వచ్చినప్పటికిని ప్రభుత్వ ఆసుపత్రిలో తీరు మారడం లేదని రోగుల బంధువులు ప్రభుత్వం పై తీవ్రంగా ధ్వజమెత్తుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ దందా కొనసాగుతుందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... నీలోఫర్ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చిన రోగుల వద్ద సెక్యూరిటీ సిబ్బంది ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. వసూలు చేస్తున్న సిబ్బందిపై ఆరోపణలు రావడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్ ఇద్దరు సెక్యూరిటీ గార్డులను విధుల నుంచి తొలగించారు. అయితే ఇది బాగున్నప్పటికిని మళ్లీ కొన్ని రోజులకు యధావిధిగా కొనసాగుతుందని రోగుల బంధువులు ఆరోపించారు. గత పది రోజుల క్రితం నగరానికి చెందిన రోగులు ఆసుపత్రిలో చికిత్సల నిమిత్తం అడ్మిట్ అయ్యారు. అయితే వైద్యులు మంచిగా చూసినప్పటికిని సెక్యూరిటీ సిబ్బంది మాత్రం చీటికిమాటికి డబ్బులు అడుగుతున్నారని రోగుల బంధువులు వాపోయారు. ఈ క్రమంలో రోగుల బంధువులైన వారు ఆస్పత్రి లోనికి వెళితే 100 రూపాయలు చెల్లించాల్సిందే, అంతే కాకుండా బయటికి వెళితే కూడా 100 రూపాయలు సెక్యూరిటీ సిబ్బందికి చెల్లించాల్సిందే. ఈ క్రమంలో రోగుల బంధువుల వద్ద నగదు డబ్బులు లేకుంటే... తమ వద్ద ఆన్లైన్ కూడా ఉందని సెక్యూరిటీ గార్డ్ సిబ్బంది రోగుల బంధువులకు హుకుం జారీ చేస్తూ, దర్జాగా రోగుల బంధువుల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారు. అయితే రోగి బంధువు వద్ద 50 రూపాయలు మాత్రమే ఉన్నాయి, అని తెలపడంతో మిగతా 50 రూపాయలు ఆన్లైన్లో వేయండి అంటూ వసూళ్లకు పాల్పడుతున్నారు. నిరుపేదకు రోగం వస్తే పవిత్ర దేవాలయంగా కొలిచే ప్రభుత్వ ఆసుపత్రిలో, ఈ రకంగా ఆసుపత్రి సిబ్బంది వసూళ్లకు పాల్పడడంతో రోగుల బంధువులు తీవ్రంగా ధ్వజమెత్తుతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు వసూళ్లకు




పాల్పడుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు ఉన్నతాధికారులను కోరుతున్నారు.వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరి సెక్యూరిటీ సిబ్బందిని తొలగించాం: సూపరింటెండెంట్ విజయ్ కుమార్...గత రెండు రోజుల క్రితం ఆసుపత్రిలోని ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నారని మా దృష్టికి రాగానే, వెంటనే ఇద్దరు సెక్యూరిటీ సిబ్బందిని తొలగించామని ఆసుపత్రి సూపరిటెండెంట్ విజయ్ కుమార్ తెలిపారు. ఆస్పత్రికి వచ్చే వారి వద్ద వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమనుకుంటే విధుల నుంచి కూడా తొలగిస్తామని వారు సిబ్బందిని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటామని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు.10హెచ్ సిటి 601: నీలోఫర్ ఆసుపత్రి... 10హెచ్ సిటి 602: రోగి బంధువుల వద్ద ఆన్లైన్ లో50 రూపాయలు వసూలు చేసిన సెక్యూరిటీ సిబ్బంది.

# మణుగూరుకు మున్సిపాలిటీ హోదాపై పెరుగుతున్న డిమాండ్

- ప్రజాస్వామ్య హక్కులపై బహిరంగ చర్చకు పిలుపు.
- పులిపాటి పాపారావు జర్నలిస్ట్...

**(నేషనలిస్ట్ వాయిస్) ఫిబ్రవరి 10, పినపాక ప్రతినిధి..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం.!! వెనుకబడ్డ ములుగు మున్సిపాలిటీగా ప్రకటించబడిన నేపథ్యంలో, మణుగూరుకు మున్సిపాలిటీ హోదా ఎందుకు దక్కలేదన్న అంశంపై ప్రజల్లో చర్చ మరింత ఉధృతమవుతోంది. రాష్ట్రానికి బొగ్గు, విద్యుత్ రంగాల్లో కీలక ఆదాయం అందిస్తున్న మణుగూరును పట్టించుకోకపోవడం పట్ల వివిధ వర్గాల నుంచి ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.

మణుగూరు పట్టణానికి మున్సిపాలిటీ హోదా కల్పించాలన్న డిమాండ్ రాజకీయ పరమైనది కాదని, ఇది పట్టణ ప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కుగా స్థానికులు అభిప్రాయ పడుతున్నారు. సెవెంటీఫోర్త్ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పట్టణ ప్రాంతాలకు స్వయం పాలన హక్కు ఉన్నప్పటికీ, మణుగూరులో ఆ హక్కు ఇరవై ఏళ్లుగా అమలు కావడం లేదని వారు వాపోతున్నారు.

**వివిధ వర్గాల స్పందన..**

పట్టణంలోని కార్మిక సంఘాలు, వ్యాపార వర్గాలు, యువజన సంఘాలు ఈ అంశంపై స్పందిస్తున్నాయి.మణుగూరు రాష్ట్రానికి ఆదాయం ఇస్తోంది, కానీ పాలనా హక్కులు మాత్రం ఇవ్వడం లేదు" అని ఒక కార్మిక నాయకుడు వ్యాఖ్యానించారు. "మున్సిపాలిటీ లేకపోవడంతో అభివృద్ధి పనులు అధికారుల నిర్ణయాలకే పరిమితమవుతున్నాయి" అని వ్యాపార వర్గాలు అభిప్రాయపడ్డాయి.యువత కూడా ఈ అంశంపై చర్చకు దిగింది. సామాజిక మాధ్యమాల్లో మణుగూరుకు మున్సిపాలిటీ అనే డిమాండ్తో పోస్టులు వైరల్ అవుతు ఒడటం గమనార్హం.మౌలిక సదుపాయాలపై ప్రభావంమణుగూరులో మున్సిపాలిటీ లేకపోవడం వల్ల తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, వైద్య సదుపాయాల వంటి మౌలిక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు దక్కడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలతో ఎన్నికైన పాలకులు లేకపోవడంతో బాధ్యత తీసుకునే వ్యవస్థ కనిపించడంలేదని అంటున్నారు.




**ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూపు...**

మణుగూరుకు మున్సిపాలిటీ హోదా అంశంపై ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో అసంతృప్తి పెరుగుతోంది. ములుగు విషయంలో తీసుకున్న నిర్ణయాన్ని మణుగూరుపై ఎందుకు అమలు చేయడం లేదన్న ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**బహిరంగ చర్చకు డిమాండ్..**

మణుగూరుకు మున్సిపాలిటీ హోదాపై బహిరంగ ప్రజా చర్చ నిర్వహించాలని, ప్రజాప్రతినిధులు, అధికారులు స్పష్టత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. ఈ అంశం రానున్న రోజుల్లో రాజకీయ, సామాజిక ప్రాధాన్యత సంతరించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# స్వర్ణగిరిలో ఘనంగా రెండో రోజు బ్రహ్మోత్సవాల వేడుకలు

- హాజరైన ఆళ్వార్ తిరునగరి ఎంబెరుమానర్ రంగ రామానుజ జీయర్ స్వామి
- స్వర్ణగిరిలో ఘనంగా లక్ష్మీనారాయణ ఇష్టిహవనం.
- బ్రహ్మోత్సవాలలో భాగంగా సూర్యప్రభ వాహనంపై ఊరేగిన స్వర్ణగిరిశుడు.

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి 10**

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి దేవస్థానంలో రెండవ రోజు బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వర్ణగిరి క్షేత్రాన్ని దగదగా మెరిసే విద్యుదీపాలతో అలంకరించారు.నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలతో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం అన్యోన్య దాంపత్యం కొరకు లక్ష్మీనారాయణ ఇష్టిహవనంను నిర్వహించారు.నేడు దేవాలయానికి అళ్వార్ తిరునగిరి ఎంబెరుమానర్ జీయర్ మఠం రంగా రామానుజ జీయర్ స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు వారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రధాన ఆలయంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వర్ణగిరి క్షేత్రంలో మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహనంపై ఊరేగిన శ్రీనివాసుదుని చూడదానికి భక్తులు వేల సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారి నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.





# దొంగతనం కేసులో ఇద్దరు నిందుతుల అరెస్ట్,రిమాండ్

- 30 తులాల వెండి ఆభరణాలు రికవరీ
- వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్.

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10**

**నిందుతుల వివరాలు.**

A`1 కంచు శివ శంకర్, తండ్రి కృష్ణ, వయసు 20 సంవత్సరాలు, వృత్తి: మొబైల్ రిపేర్ షాప్లో పని,ముస్త్యాల గ్రామం, చేర్యాల మండలం, సిద్దిపేట జిల్లా:గూ-2 సామల్ల బాలకిషన్, తండ్రి దేవయ్య, వయసు 30 సంవత్సరాలు, వృత్తి: టీ స్టాల్ నిర్వహణ, సంజీవయ్య నగర్, సిరిసిల్ల, ప్రస్తుతం వేములవాడ సుబాష్నగర్.ఈసందర్భంగా సి.ఐ మాట్లాడుతూ...బోయినపల్లి మండలం వరదవెల్లి గ్రామానికి చెందిన కొంకటి తిరుపతి ఇంట్లో తేదీ 07.02.2026 తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి వెండి పూజా వస్తువులను దొంగిలించగా కొంకటి తిరుపతి బోయినపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా ఎస్.ఐ రమాకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా సంఘటనా స్థలంలో సాక్ష్యాల ఆధారంగా నిందుతులు సిద్దిపేట జిల్లా,చేర్యాల మండలం,ముస్త్యాల గ్రామనికి చెందిన కంచు శివ శంకర్ మరియు సంజీవయ్య నగర్, సిరిసిల్ల, ప్రస్తుతం వేములవాడ సుబాష్నగర్ చెందిన సామల్ల బాలకిషన్ గా గుర్తించడం జరిగిందని, వీరిని పట్టుకువడానికి బోయినపల్లి ఎస్.ఐ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టగా సాంకేతికత ఆధారంగా నిందుతులను ఈరోజు కోదురుపాక చౌరస్తా వద్ద బస్సు కోసం వేచి ఉండగా అదుపులోకి తీసుకొని వారి వద్ద 30 తులాల వెండి ఆభరణాలు, స్వాధీనం చేసుకొని రిమాండ్ కి తరలించడాం జరిగిందన్నారు. త్వరితగతిన కేసు చేధించిన ఎస్.ఐ రమాకాంత్, ఫ్రింగర్ ప్రింట్ ఎస్.ఐ క్రాంతి, సిబ్బంది కోటి, లక్ష్మీనారాయణ, సుధాకర్, వెంకటేష్ లను వేములవాడ రూరల్ సి.ఐ ప్రత్యేకంగా అభినందించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,గ్రామాలలో ఎటువంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు.




# ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

- మున్సిపాలిటీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగానికి 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా తప్పనిసరి...
- జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

**జగిత్యాల టౌన్ ఫిబ్రవరి 10:(నేషనలిస్ట్ వాయిస్).**



జగిత్యాల జిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలో ఈ నెల 11 తేదీన ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే సమయంలో ఓటర్ స్లిప్పుతో పాటు 18 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తప్పనిసరిగా వెంట తీసుకురావాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.ఓటర్ల సౌకర్యార్థం ఎన్నికల కమిషన్ అనుమతించిన గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటిని చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చని స్పష్టం చేశారు. అనుమతించిన 18 రకాల

**గుర్తింపు కార్డులు ఇవి:**

1) ఓటర్ గుర్తింపు కార్డు2) ఆధార్ కార్డు3) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ జాబ్ కార్డు 4) ఫోటోతో కూడిన పోస్టాఫీస్ / బ్యాంక్ పాస్బుక్5) కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు6) డ్రైవింగ్ లైసెన్స్7) పాన్ కార్డు8) ఫోటోతో కూడిన ఎస్సీ / ఎస్టీ / బీసీ 9) కుల ధృవీకరణ పత్రాలు10) భారతీయ పాస్పోర్టు11) ఫోటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్12) కేంద్ర / రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డు 13) ఎంపీ / ఎమ్మెల్యే / ఎమ్మెల్సీ అధికారిక గుర్తింపు కార్డు14) దివ్యాంగుల గుర్తింపు కార్డు 15) పట్టాదార్ పాస్ పుస్తకం16) రేషన్ కార్డు17) ఫోటోతో కూడిన ఆయుధ లైసెన్స్ 18) స్వాతంత్ర్య సమరయోధుల ఐడీ కార్డుఆర్జీఐ ద్వారా జారీ చేయబడిన ఎన్పీఆర్ స్మార్ట్ కార్డుపై గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకటి చూపించి ప్రతి అర్హత కలిగిన ఓటరు తన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు.

# ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూళ్లకు సెలవులు

రండ్రోజుల సెలవులకు తోడు కలసి వచ్చిన శని,ఆదివారాలు

**హైదరాబాద్,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేలు స్కూళ్లలో చదివే విద్యార్థులకు వరుస సెలవులు వచ్చాయి. ఎందుకంటే ఈ వారంలో వరుసగా నాలుగు రోజుల పాటు స్కూల్లకు సెలవులు ఉండే అవకాశం ఉంది. ఈ సెలవులు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా కేవలం కొన్ని జిల్లాలో మాత్రమే ఉండనున్నాయి. ఎందుకంటే రాష్ట్రంలో ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆరోజు ఎన్నికల పక్రియలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు రాష్ట్రంలో ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో స్కూల్లకు సెలవులు ప్రకటించారు. దీంతో ఈసీ అధికారులు ఫిబ్రవరి 11న ఆయా ప్రాంతాల్లోని స్కూళ్లకు సెలవులు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఫిబ్రవరి 11న పోలింగ్ ముగిసిన ఒక రోజు తర్వాత రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ జరగనుంది. ఓట్ల లెక్కింపు పక్రియ అనేది పోలింగ్ జరిగిన ప్రాంతాల పరిధిలోని గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్లో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో కౌంటింగ్ నిర్వహించే స్కూల్లకు ఆరోజు అధికారులు సెలవులు ప్రకటించనున్నారు. ఈ పక్రియ ముగిసిన మరుసటి రోజు అంటే ఫిబ్రవరి 14న రెండో శనివారం, ఫిబ్రవరి 15న ఆదివారం ఎలాగో హాలీడే కావడంతో వరుసగా రెండ్రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా స్కూల్లకు సెలవులు ఉండనున్నాయి. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ వారంలో నాలుగు రోజులు పాటు సెలవులు దొరకనున్నాయి.



# శైవాలయాల్లో పెరుగుతున్న రద్దీ

## శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు

## మంత్రులు , అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు

**అమరావతి,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**

శ్రీశైలం సహా వివిధ శివాలయాల్లో శివరాత్రి భక్తుల రద్దీ, వసతులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. శివారాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ, సౌకర్యాలపై మంత్రులు, ప్రధాన కార్యదర్శి, డీజీపీలతో పాటు ఇతర అధికారులతో ఢిల్లీ నుంచి సీఎం సమీక్షించారు. శివరాత్రి నాటికి ఆలయంలో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశమున్న నేపథ్యంలో పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, హోం మంత్రి అనిత.. ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లు, వసతులపై అధికారులతో పర్యవేక్షించాలని సీఎం సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అలాగే, దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్వరితగతిన దర్శనం పూర్తయ్యేలా.. సరైన వసతి లభించేలా కార్యచరణ అమలు చేయాలని ఆదేశించారు. దీక్షలు, మాలధారణలతో ఎంతో కష్టపడి ఆలయానికి చేరుకునే భక్తులకు ఇబ్బంది కలిగేలా, అగౌరవ పరిచేలా ఎవరూ వ్యవహరించకూడదని స్పష్టం చేశారు. ÷రిళిజు రోజుకూ దేవాలయాల్లో పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చంద్రబాబు సూచించారు. శివరాత్రి పర్వదినం వంటి సందర్భాల్లో అన్ని విభాగాలు పూర్తి సమన్వయంతో పనిచేసేలా ఇప్పటి నుంచే పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.



# తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం

## సిట్ విచారణతో రంగంలోకి దిగిన ఇడి

**తిరుమల,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**



శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసులో భారీ ఆర్థిక అక్రమాలు, మనీ లాండరింగ్ జరిగినట్లు సిట్ విచారణలో తేలడంతో పీఎంఎల్ చట్టం కింద ఈడీ కేసు నమోదు చేసింది. ఈ వ్యవహారంలో వందలాది కోట్లు చేతులు మారడంపై ఈడీ విచారణ జరపనుంది. అలాగే, మనీ ట్రయల్‌పైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దృష్టిసారించనున్నారు. కాగా, 2019 నుంచి 2024 వరకు టీటీడీకి సుమారు 68 లక్షల కిలోల కల్తీ నెయ్యి సరఫరా చేసినట్లు సీబీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో తేల్చింది. ఈ నెయ్యి విలువ సుమారు రూ. 235 కోట్లుగా అంచనా. నెయ్యి కల్తీ వ్యవహారంలో విచారణ ముగించిన సిట్.. ఛార్జ్‌షీట్‌లో 36 మందిని నిందితులుగా చేర్చింది. వారిలో 12 మంది టీటీడీ ఉద్యోగులు ఉన్నారు. టెండర్లలో అక్రమాలు, హవాలా మార్గాల ద్వారా లంచాలు, అక్రమ లావాదేవీలు జరిగినట్లు విచారణలో బయటపడింది. ఈ క్రమంలో ఆర్థిక అక్రమాలు, నిధుల మళ్లింపుపై ఈడీ విచారణ చేపట్టనుంది. ఈ కేసుతో సంబంధం ఉన్న వారికి ఈడీ.. త్వరలోనే నోటీసులు జారీ చేసి విచారించనున్నట్లు సమాచారం.


# బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్

## తిరుపతి మీదుగా వెళ్లేలా ప్లాన్ చేయండి

## కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు చంద్రబాబు వినతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**

బెంగళూరు-చెన్నై హై స్పీడ్ రైల్ కారిడార్‌ను తిరుపతికి కనెక్ట్ చేసేలా చూడాలని కేంద్ర రైల్వే శాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా అశ్వినీ వైష్ణవ్‌తో చంద్రబాబు భేటీ అయ్యారు. ఏపీని టచ్ చేస్తూ వెళ్లే మూడు హై స్పీడ్ రైల్ కారిడార్లను ప్రకటించడంపై కేంద్రానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టుల పూర్తి, కొత్త రైలు మార్గాలు, సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యేలా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని సీఎం కోరారు. తాడిపత్రి నుంచి ముంబయి జేఎన్‌పీటీ పోర్టుకు అరటి ఎగుమతులకు వీలుగా 50 శాతం రాయితీపై ఖాళీ రీఫర్ కంటైనర్లు కేటాయించాలన్నారు. విజయవాడ, విశాఖ, తిరుపతి, అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ మెగా కోచింగ్ టెర్మినళ్లు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. ఉత్తర- దక్షిణ భారత్‌లను కలిపేలా ఇటార్సీ- విజయవాడ మధ్య ప్రత్యేక సరకు రవాణా కారిడార్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఏపీలోని పోర్టులను అనుసంధానిస్తూ విజయవాడ మీదుగా ఖరగ్ పూర్- చెన్నై మధ్య ఈస్ట్ కోస్ట్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సహా ఆదివాసీ ప్రాంతాలను కనెక్టు చేసేలా వివిధ కొత్త రైల్వేమార్గాల ప్రతిపాదనల్ని ఆమోదించాలని కోరారు. విశాఖ-విజయవాడ మధ్య హైస్పీడ్, విజయవాడ-కర్నూలు మధ్య సెమీ హైస్పీడ్, తిరుపతి-చిత్తూరు మధ్య హైస్పీడ్ లింక్ కారిడార్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. హైదరాబాద్- శ్రీశైలం- మార్కాపురం కొత్త రైల్వే లైన్ ద్వారా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి కనెక్టివిటీని పెంచాలని, తిరుపతి మీదుగా విజయవాడ-బెంగుళూరు మధ్య వందేభారత్ సర్వీసును నడపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. వివిధ ఎక్స్ ప్రెస్ రైళ్లకు కుప్పంలో స్టాపింగ్ ఇవ్వటంతో పాటు రైలు బోగీ నిర్వహణ టెర్మినల్ ఏర్పాటు చేయాలని రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.



# మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

## మూడు వేల అదనపు బలగాలతో ఎన్నికల బందోబస్తు

## పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్

## ఫోరెన్సిక్ ల్యాబ్ అగ్నిప్రమాదంపై సమగ్ర దర్యాప్తు

## డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**


తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మినహా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని చెప్పారు. ఇతర శాఖల నుంచి మూడు వేల అదనపు బలగాలను ఎన్నికల బందోబస్తు సిద్ధం చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో 100 శాతం వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామన్నారు. ఓటర్లు భయం లేకుండా స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో 1,183 లైసెన్స్‌డ్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాం. 4,318 మందిని బైండోవర్ చేశాం. 398 నాన్-బెయిలబుల్ వారెంట్లు జారీ చేశాం. 4 రాష్ట్రాల సరిహద్దుల్లో 20 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో 55 చెక్‌పోస్టులు ఉన్నాయి. 181 ఫ్లయింగ్ స్క్వాడ్స్ సిద్ధం చేశాం. ఇప్పటివరకు రూ.3.09 కోట్లు స్వాధీనం చేసుకున్నాం. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు సంబంధించి 142 కేసులు నమోదు చేశామని అన్నారు. మక్తల్‌లో భాజపా అభ్యర్థి మహాదేవప్ప ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాం. మహాదేవప్ప ఆత్మహత్య లేఖ రాయలేదని తెలిసింది. అయితే విచారణలో వివరాలు తెలుస్తాయని అన్నారు. హైదరాబాద్ ఎఫ్‌ఎస్‌ఎల్ ప్రమాదం ఎలా జరిగిందనేది విచారణ చేస్తున్నాం. ఏసీబీ కేసు 2015లో ఉన్న ఆధారాలు కోర్టుకు ఇచ్చాం. ఫోన్ ట్యాపింగ్ కేసులో కూడా అన్నీ పరిశీలించి నివేదికలు ఇచ్చాం. సాంకేతిక నిపుణులతో డేటాను రిట్రీవ్ చేస్తున్నాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనంగా మారింది. ఈ ప్రమాదంలో కీలకమైన కేసులకు సంబంధించిన ఆధారాలు కాలిపోయాయనే అనుమానాల నేపథ్యంలో, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి స్పందించారు. ప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం, కేసుల విచారణ ఏ దశలో ఉందనే విషయాలపై ఆయన స్పష్టతనిచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో ఎఫ్‌ఎస్-ఎల్ లోని సర్వర్ రూమ్‌లు పూర్తిగా కాలిపోయాయని డీజీపీ వెల్లడించారు. అత్యంత విచారకరమైన విషయం ఏమిటంటే, ఈ సర్వర్లకు ఎటువంటి బ్యాకప్ వ్యవస్థ అందుబాటులో లేదు. 'సర్వర్ రూమ్ పూర్తిగా దగ్ధమైంది. డేటా బ్యాకప్ లేకపోవడం వల్ల కొంత సమాచారం కోల్పోయే ప్రమాదం ఉంది. అయితే, ప్రస్తుతం సాంకేతిక నిపుణుల బృందం రంగంలోకి దిగి, కాలిపోయిన సర్వర్ల నుండి డేటాను తిరిగి వెలికితీసే ప్రయత్నాలు చేస్తోందని ఆయన వివరించారు. ఈ ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కొన్ని కీలక కేసుల ఆధారాలు మాయమయ్యాయనే ప్రచారాన్ని డీజీపీ కొట్టిపారేశారు. ముఖ్యంగా 2015 నాటి ఏసీబీ కేసుల ఓటుకు నోటు వంటివి గురించి ప్రస్తావిస్తూ, ఆ కేసులకు సంబంధించిన సాక్ష్యాధారాలను తాము 2021లోనే కోర్టుకు సమర్పించామని స్పష్టం చేశారు. అందువల్ల ఇప్పుడు జరిగిన ప్రమాదానికి, ఆనాటి కేసుల ఆధారాలకు ఎటువంటి సంబంధం లేదని ఆయన క్లారిటీ ఇచ్చారు. అదేవిధంగా, రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై కూడా ఆయన స్పందించారు. ఈ కేసులో కావాల్సిన అన్ని అంశాలను ఇప్పటికే నిశితంగా పరిశీలించామని, దానికి సంబంధించిన నివేదికలను ఇప్పటికే సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు.




# మారుతీ కార్ల సర్వీస్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

## భారీగా దగ్ధమైన కార్లు...పెద్ద ఎత్తున నష్టం

**హైదరాబాద్,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**



హైదరాబాద్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ప్రముఖ కార్ల కంపెనీ సర్వీస్ సెంటర్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పలు కార్లు దగ్ధమయ్యాయి. రాజేంద్రనగర్ మారుతీ సుజుకీ సర్వీస్ సెంటర్‌లో ఈ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. భారీ అగ్ని ప్రమాదం కారణంగా పరిసరాల్లో దట్టమైన పొగ అలుముకుంది. ప్రమాదంలో పలు కార్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను ఆర్పేశారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని, రెండు ÷ర్ ఇంజిన్లతో మంటలను ఆర్పేశారు. ప్రమాదంలో ఆ ఎ÷-లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి.

# మరో ఇద్దరు చిన్నారుకలు పవన్ అండ

## వారి బాధ్యతలను తీసుకుంటున్నట్లు ప్రకటన

**అమరావతి,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**




ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్.. మరో ఇద్దరు అనాథ చిన్నారులకు ఆసరగా నిలిచారు.. పిఠాపురం నియోజకవర్గం ప్రజలందరినీ తన సొంత కుటుంబ సభ్యులుగా చూసుకుంటున్న పవన్ కల్యాణ్.. ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా.. అది చిన్నదయినా.. పెద్దదయినా.. తక్షణం స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గవ్యాప్తంగా 42 మంది అనాథ చిన్నారులకు తన జీతం మొత్తాన్ని ఆర్థిక సాయం రూపంలో అందిస్తున్న ఆయన.. తాజాగా మరో ఇద్దరు చిన్నారుల బాధ్యతను స్వీకరించారు. పిఠాపురం మండలం మాధవపురం గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నారులు రెండేళ్ల క్రితం తండ్రిని, ఇటీవల తల్లిని కోల్పోయారు. ఉండటానికి ఇల్లు కూడా లేక ఇబ్బందిపడుతున్న వారి దుస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరిస్తూ సామాజిక మాధ్యమాల ద్వారా ఓ వీడియో సందేశం పంపారు. ఆ చిన్నారుల వేదన పవన్ కల్యాణ్‌ని కదిలించింది. ఆ చిన్నారులకు ప్రతి నెలా రూ. 5 వేల చొప్పున.. ఇద్దరికీ రూ. 10 వేలు అందించాలని తన కార్యాలయ అధికారులని ఆదేశించారు. ఏ ఆధారం లేని చిన్నారులకు తక్షణం ఇల్లు కట్టించి ఇచ్చే ఏర్పాటు చేయాలని సూచించారు. ఇద్దరు చిన్నారులను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజీల్లో చేర్పించే ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆ బాధ్యతను కాకినాడ జిల్లా కలెక్టర్ కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. అప్పగించారు.

# లోక్‌సభ స్పీకర్ అంటే ఒక జడ్జి లా ఉండాలి

## ఓంబిర్లాపై అవిశ్వాసం విచారకరం

## కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

**విజయవాడ,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**



లోక్‌సభ స్పీకర్ అంటే ఒక జడ్జి లా ఉండాలని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. అన్ని పక్షాలను కలుపుకుని ముందుకు వెళ్లే వారు స్పీకర్.. అని, అయితే ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానం రావడం విచారకరం అన్నారు. సుప్రీంకోర్టు ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దౌర్భాగ్యం.. నిన్న బెయిల్ కోసం వెళ్ళిన రాజ్ కేసిరెడ్డి ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర విభజన జరిగాక రాష్ట్ర దుస్థితిని సూచిస్తుందని పేర్కొన్నారు. అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా.. చంద్రబాబు తల్లిని ఉద్దేశించి తిట్టడం జగన్ ఖండించకపోయిన, నేను తీవ్రంగా ఖండిస్తున్నాన ని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల పరిస్థితి చాలా దారుణంగా ఉంది.. ఫుల్ మెస్ ఛార్జీలు, స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ లు రాక ఇబ్బందులు పడుతున్నారు అని చింత మోహన్ వెల్లడించారు. అయితే, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమ్మ ఒడి పేరుతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు అందించిన సౌకర్యాలను ఈ ప్రభుత్వం నిలిపేసిందని మాజీ కేంద్రమంత్రి చింత మోహన్ పేర్కొన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా అదే విధానాలు అవలంభిస్తుంది.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ లు తిరిగి ప్రారంభించాలని డిమాడ్ చేశారు. 2029లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్యార్థులకు సంబంధించి రావాల్సిన అన్నీ ముఖ్యమంత్రితో నేను సంతకం చేయిస్తాను అని తెలియజేశారు.

# నేటినుంచి ఎపి బడ్జెట్ సమావేశాలు

## అధికారులతో స్పీకర్ అయ్యన్న సమీక్ష

## 14 బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న ఆర్థికమంత్రి

**అమరావతి,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**


ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11న బుధవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఉదయం 10: 30కి ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగించనున్నారు. సుమారు గంటసేపు స్పీచ్ ఉండే అవకాశం ఉంది. తరవాత 11: 30 గంటలకి బీఏసీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు సంబంధించి ప్రధానంగా చర్చిస్తారు. 20 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఇక, ఈ నెల 14వ తేదీన 2026-27కి సంబంధించిన బ్జడెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టనున్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వరుస సమావేశాలు నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిర్వహించే ఆటలు, సంస్కృతిక కార్యక్రమాలపై స్పీకర్ అయ్యన్న సమీక్ష చేశారు. సీఎస్ విజయానంద్, వివిధ శాఖల అధికారులతో అసెంబ్లీ సమావేశాల నిర్వహణ, సభ్యుల ప్రశ్నలు, వాటికి సమాధానాలపై సమీక్షించారు. డీజీపీ సహా పోలీస్ ఉన్నతాధికారులతో స్పీకర్ అయ్యన్న కీలక సమావేశం నిర్వహించారు. అసెంబ్లీ సమావేశాలకు కల్పించే భద్రతా ఏర్పాట్లపై చర్చించారు.

# బడ్జెట్ సమావేశాలకు జగన్ హాజరు

## తొలిరోజు వచ్చిపోయే అవకాశం

## అసెంబ్లీ వ్యూహంపై పార్టీ నేతలతో చర్చ

**అమరావతి,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హాజరుకానున్నారు. సమావేశాల సందర్భంగా గవర్నర్ ప్రసంగం జరిగే సమయంలో జగన్‌తో పాటు వైసీపీ ఎమ్మెల్యేలు సభకు హాజరయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యే సమయంలో అనుసరించాల్సిన వ్యూహంపై ఇప్పటికే పార్టీ కీలక నేతలు కసరత్తు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, ఇటీవల వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులు, తిరుమల లడ్డూ వ్యవహారంలో ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా సభలో నిరసన తెలపాలా అనే అంశాలపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం వైఎస్ జగన్ అధ్యక్షతన వైసీపీ శాసనసభా పక్ష సమావేశం జరగనుంది. ఈ సమావేశం అనంతరం అసెంబ్లీలో వైసీపీ అనుసరించాల్సిన తుది వ్యూహంపై స్పష్టత రానుంది. గత ఏడాది కూడా బ్జడెట్ సమావేశాల తొలి రోజున గవర్నర్ ప్రసంగ సమయంలో అసెంబ్లీకి హాజరైన జగన్, ఆ తర్వాత సమావేశాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ఈసారి కూడా తొలి రోజు సమావేశాలకే పరిమితం అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. శాసనమండలి సమావేశాలకు మాత్రం యథావిధిగా వైసీపీ మండలి సభ్యులు హాజరవుతారని సమాచారం. కూటమి ప్రభుత్వం చేస్తున్న వ్యాఖ్యలకు, ఆరోపణలకు చెక్ పెట్టే దిశగా వ్యూహాత్మకంగానే జగన్ అసెంబ్లీకి హాజరవుతున్నారని వైసీపీ నేతలు అంటున్నారు. అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లడంతో పాటు, కీలక అంశాలపై గట్టిగా నిలదీయాలన్నదే వైసీపీ లక్ష్యంగా కనిపిస్తోంది. శాసనసభా పక్ష సమావేశం అనంతరం పార్టీ అధికారికంగా తన నిర్ణయాన్ని ప్రకటించనుంది.

# వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**

వాన్‌పిక్ ప్రాజెక్ట్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేయాలన్న పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం డిస్మిస్ చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ నమోదు చేసిన అభియోగాలను సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుందని.. దానికి గల కారణాలు చెప్పలేదంటూ వాన్‌పిక్ యాజమాన్యం తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఆ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేయడంతో వాన్‌పిక్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పందిస్తూ.. హైకోర్టు ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిపై విచారణకు నిరాకరిస్తూ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.



# మున్సిపల్ ఎన్నికలకు 800 పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు

- పోలింగ్ పూర్తి అయ్యేవరకు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. - స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి.
- ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 దీ-చీూూ (144 సెక్షన్ అమలు).- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే. ఐపీఎస్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10**

సిరిసిల్ల,వేములవాడ మున్సిపల్ పరిధిలో జరుగు ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటు హక్కు ను వినియోగించుకునెల,ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా 800 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. సిరిసిల్ల,వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహించే పోలీస్ అధికారులకు , సిబ్బందికి ఎన్నికల విధులపై జిల్లా ఎస్పీ దిశ నిర్దేశం చేశారు. ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో రూట్ మొబైల్స్: 17 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో), రిసర్వ్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , స్పెషల్ స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 , ఏర్పాటు చేసి మొత్తం 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారు. పోలిం గ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని, రూట్ మొబైల్ అధికారులు తమకు కేటా యించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న



సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారు.పోలింగ్ కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు, మందుగుండు సామగ్రి, ఇంక్ బాటిళ్లు, వాటర్ బాటిళ్లు తీసుకువెళ్లడం నిషేధమని, పోలింగ్ బూత్‌లో సెల్ఫీలు దిగడంపై పూర్తిగా నిషేధం ఉంటుందని తెలిపారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 163 దీచీూా (144 సెక్షన్) అమలులో ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అన్నారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ నాగేంద్ర చాలరి,ఇన్స్పెక్టర్ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ పసివుద్దిన్

**శంషాబాద్. ఫిబ్రవరి 10. నేషనలిస్ట్ వాయిస్**



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ పసివుద్దిన్ పిలుపునిచ్చారు . బుధవారం పురపాలక సంఘాల పోలింగ్ జరగనున్నదని ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు .. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న పట్టణ ప్రాంతా ఎన్నికల్లో మైనార్టీ లందరూ హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ బలపరచాలని కోరారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సమర్థవంతమైన పాలన సాగుతున్నందున స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని సూచించారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని అదేవిధంగా ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ఉన్నదని గుర్తించాలని పసివుద్దీన్ అన్నారు. స్థానిక సంస్థల్లో కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి మరింత శరవేగంగా జరుగుతుందని దీని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను కౌన్సిలర్లుగా గెలిపించాలని కోరారు.

# బాధలో బంధుత్వం చూపిన కుమ్మరి సంఘం

**నేషనలిస్ట్ వాయిస్ ఆలేరు మండలం ఫిబ్రవరి 10**

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో ఇటీవల మరణించిన కట్కూరి నరసమ్మ కుటుంబానికి కుమ్మరి సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేశారు.కుమ్మరి సంఘం ఆలేరు మండల అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ చొరవతో, మండల కుమ్మరి సంఘం సభ్యులు,దాతల నుండి తోచినంత ఆర్థిక సహాయాన్ని సేకరించి, నరసమ్మ కుటుంబానికి రూ.5,000/- నగదుతో పాటు బియ్యంను మంగళవారం గొలనుకొండ గ్రామంలో అందజేశారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ,కష్టకాలంలో తమ సంఘ సభ్యుల కుటుంబాలకు అండగా నిలవడం కుమ్మరి సంఘం ప్రధాన బాధ్యతగా భావిస్తూ,భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలతో పాటు జిల్లా మీడియా విభాగం గంగాధరి శ్రవణ్,మండల ప్రధాన కార్యదర్శి జీవిలకపల్లి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు శనిగరం హరీష్,గంగాధరి సత్తయ్య, సాయిగూడెం గ్రామ అధ్యక్షుడు గంగాధరి పరమేష్,గొలనుకొండ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్కూరి బాలస్వామి,కట్కూరి బిక్షపతి,రామస్వామి, యాదగిరి,రాములు, ఎల్లయ్య,నరసయ్య,ఇస్తారి, చిన్న ఎల్లయ్య,స్వామి, బాలరాజు,చిన్న బాలరాజు, ఆంజనేయులు,విష్ణు, నాగరాజు, శివ, తీగుళ్ల బాలయ్య గ్రామశాఖ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

- అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు
- ఉదయం 07.00 గంటల నుంచి సాయంత్రం 05.00 గంటల వరకు పోలింగ్ - అన్ని ఏర్పాట్లు పూర్తి
- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 10**

వేములవాడ, సిరిసిల్ల పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్, జిల్లా మున్సిపల్ సాధారణ ఎన్నికల పరిశీలకులు మున్సిపల్ ఎన్నికల్లో సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 11వ తేదీన బుధవారం సిరిసిల్ల, వేములవాడలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల, సిరిసిల్ల గీతానగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి తీసుకున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు. ఎస్ఈసీ నిబంధనలకు మేరకు విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ బాక్స్ లు చెక్ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించామని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. దివ్యాంగులకు ర్యాంపు, వీల్ చైర్ సౌకర్యం కల్పించామని తెలిపారు.సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలోని ఓటర్లు అందరూ పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపు ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ లు, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పీఓ డైరీ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించాలని వివరించారు. ఈ నెల 13 వ తేదీన సిరిసిల్ల, వేములవాడ సినారే కళామందిర్ లో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39 వార్డులు, వేములవాడ మున్సిపల్ పరిధిలో 28 వార్డులు ఉన్నాయని, సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 117, వేములవాడ మున్సిపల్ పరిధిలో 58 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 39,942 మంది పురుషులు, 42,011 మంది మహిళా ఓటర్లు, 06 ఇతర ఓటర్లు ఉన్నారని, మొత్తం ఓటర్లు 81,959 మంది ఉన్నారని వెల్లడించారు. అలాగే వేములవాడ మున్సిపల్ పరిధిలో 19,580 మంది పురుషులు, 21,279 మంది మహిళా ఓటర్లు, 18 ఇతర ఓటర్లు, మొత్తం ఓటర్లు 40,877 మంది ఉన్నారని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో రిజర్వ్ స్టాఫ్ తో కలిపి రిటర్నింగ్ అధికారులు 15, వేములవాడ మున్సిపల్



పరిధిలో రిటర్నింగ్ అధికారులు 12 కలిపి మొత్తం 27 మందికాగా, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో 15, వేములవాడ మున్సిపల్ పరిధిలో 12 కలిపి మొత్తం 27 మందిని నియమించామని తెలిపారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులు 140, వేములవాడ మున్సిపల్ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులను 70 మందిని, సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలలో కలిపి ఏపీఓలు మొత్తం 210 మంది, రెండు మున్సిపాలిటీల్లో ఓపీఓలు మొత్తం 630 మందిని నియామకం చేశామని వెల్లడించారు.

**ఓటరు జాబితాలో పేరు ఉండి ఓటరు గుర్తింపు కార్డు లేకున్నా..**

ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు జాబితాలో పేరుండి .. ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) కాకుండా ఈ కింద చూపిన ప్రత్యామ్నాయ ఫోటో ఐడీలలో దేనినైనా ఒకటి పోలింగ్ సిబ్బందికి చూపి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని వెల్లడించారు. ఆధార్, ఉపాధి హామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాలా కార్యాలయం జారీ చేసిన ఫోటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డు లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌పిఐ) కింద రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(=+×) జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలని వివరించారు.పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్, అధికారులు జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాసాచారి, భారతి, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిన మద్దెల అన్నపూర్ణ

**(నేషనలిస్ట్ వాయిస్): ఫిబ్రవరి 10, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం కాలవ బజారు కు చెందిన మద్దెల అన్నపూర్ణ..దిశ వెల్ఫేర్ కమిటీ ఫౌండేషన్ జిల్లా మాజీ అధ్యక్షురాలు, జిల్లా ఇంచార్జ్.. మంగళవారం తెలంగాణ రాజ్యాధికారి పార్టీలో చేరారు.. జిల్లా అధ్యక్షులు మల్లెం వీరనారాయణ, అశ్వాపురం మండల అధ్యక్షులు విలాసాగరం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో.. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అశ్వాపురం మండల మహిళా అధ్యక్షురాలుగా మద్దెల అన్నపూర్ణ ను ఎన్నుకున్నారు.. అలాగే మండల యూత్ ప్రెసిడెంట్ గా కల్లూరి నవీన్ కుమార్ ను జిల్లా అధ్యక్షులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది..ఈ సందర్భంగా మద్దెల అన్నపూర్ణ మాట్లాడుతూ... తీన్మార్ మల్లన్న పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షతులై పార్టీలో చేరడం జరిగిందన్నారు.. వీరితో పాటు కొడాలి సాంబ, కల్లూరి రఘు, ఇరుగు నరసింహారావు, కారం సిద్ధు, కురసం నరేందర్, ఇరుగు రాంబాబు, ఇరుగు రవీందర్,అల్వాల పవన్, తదితరులు పార్టీలో చేరారు.. చేరికల అనంతరం అశ్వాపురం సిఐ జి. అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది. సిఐ అశోక్ రెడ్డి మాట్లాడుతూ చట్టానికి అందరూ సమానమే అని అశ్వాపురం ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు..





# 11 నుండి డీఏఈ స్పోర్ట్స్ మీట్

- హాజరుకానున్న డిసీఎస్ ఈ ఎం డైరెక్టర్ మహాపాత్ర

**పినపాక ప్రతినిధి, ఫిబ్రవరి 10, (నేషనలిస్ట్ వాయిస్) :**

మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీలో ఈనెల 11వ తేదీ నుండి 13 వరకు 2025, 26 డిపార్ట్మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (డి ఏ ఈ) స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్ అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నారు. కాలనీలోని అటామిక్ ఎనర్జీ సెంట్రల్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ పోటీలకు దేశంలోని డిఏఈ పరిధిలో ఉన్న అన్ని కర్మాగారాల నుండి క్రీడాకారులు హాజరు కానున్నారు. ఈ క్రీడా పోటీల ప్రారంభానికి డి సి ఎస్ ఈ ఎం డైరెక్టర్ కె. మహాపాత్ర హాజరవనున్నారు. భారజల కర్మాగారం యాజమాన్యం ఈ క్రీడా పోటీల నిర్వహణకు ఆతిథ్యం ఇవ్వడంతో హెవీ వాటర్ ప్లాంట్ జిఎం జి శ్రీనివాస్ క్రీడా పోటీల నిర్వహణకు కావలసిన ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు చేపడుతున్నారు. అదేవిధంగా పోటీలకు హాజరయ్యే క్రీడాకారులకు కావలసిన సౌకర్యాల కల్పనకు ఏర్పాట్లను కూడా పూర్తి చేస్తున్నారు. 11వ తేదీ ఉదయం 9 గంటలకు ఈ క్రీడా పోటీలను ఉత్సాహకర వాతావరణంలో వైభవంగా ప్రారంభించేందుకు సన్నాహక చర్యలు చేపడుతున్నారు.




# అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిది ఫిబ్రవరి 10**

జిల్లాలోని 108 అత్యవసర అంబులెన్స్ బేసిక్ లైఫ్ సపోర్ట్ నుంచి పలు పరికరాలతో అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ గా తీర్చిదిద్దగా.. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఆ వాహనంలోని ట్రాన్స్పోర్ట్ వెంటిలేటర్ విత్ డీఫిబ్రిలేటర్, మానిటర్ తదితర అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరును ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి తొందరగా చేరుకోని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రులకు చేర్చాలని సిబ్బంది కి తెలియజేశారు. అనంతరం వాహనంలోని రికార్డులను పరిశీలించి ఇబ్బంది యొక్క పనితీరును ప్రశంసించారు.కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నయీమ్ జహ, 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భూమా నాగేందర్, సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్, సిబ్బంది పెద్ది శ్రీనివాస్, వద్నాల అనిల్ కుమార్, పోచంపల్లి పర్శరాములు, తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తల పాలిట పెన్నిధి.. సాహో సంజయన్న!

## సామాన్య కార్యకర్తలను లీడర్లుగా మారుస్తున్న 'గ్రేట్ పొలిటికల్ వారియర్' బండి సంజయ్

**కరీంనగర్, 10 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రాజకీయాలంటే కేవలం అధికారం, అర్థబలం మాత్రమే అనుకునే ఈ రోజుల్లో.. 'కార్యకర్తే పార్టీకి ప్రాణం' అని చాటిచెబుతూ తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన ప్రదర్శించిన తీరు, కార్యకర్తల పట్ల ఆయనకున్న అపారమైన ప్రేమ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 'టాక్ ఆఫ్ ది స్టేట్'గా మారింది.

**నేటి కార్యకర్తే.. రేపటి లీడర్:**

సాధారణంగా ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నుంచి వచ్చే 'గుర్రాల'కు టికెట్లు ఇవ్వడం ఆనవాయితీ. కానీ బండి సంజయ్ మాత్రం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కరీంనగర్ కార్పొరేషన్ సహా వేములవాడ, సిరిసిల్ల, హుస్నాబాద్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి మున్సిపాలిటీల్లో 80 శాతం పైగా నిఖార్సైన, నిబద్ధత కలిగిన కార్యకర్తలకు టికెట్లు ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. నేటి కార్యకర్తే రేపటి లీడర్ అనే నినాదానికి ఆయన నిలువెత్తు రూపంగా నిలిచారు.

**అన్నీ తానై.. అండగా నిలిచి:**

బీజేపీ పక్షాన బరిలో నిలిచిన అభ్యర్థుల్లో 90 శాతం మంది సామాన్య, పేద కుటుంబాలకు చెందినవారే. అభ్యర్థుల ఆర్థిక పరిస్థితిని గమనించిన బండి సంజయ్, కేవలం టికెట్ ఇచ్చి వదిలేయకుండా.. ఆర్థిక సహాయం: నామినేషన్ డిపాజిట్ల నుండి ఎన్నికల ఖర్చుల వరకు స్వయంగా భరించారు. ప్రచార సామాగ్రి: కరపత్రాలు, బుక్ లెట్లు, జెండాలు, టోపీలను తానే స్వయంగా పంపిణీ చేయించారు. కాలికి బలపం కట్టుకుని: ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల వరకు ప్రతి గల్లీలో తిరుగుతూ అభ్యర్థుల గెలుపు కోసం ఓట్లను అభ్యర్థించారు. అభివృద్ధి విశ్లేషణ: కేంద్రం నుండి తాను తెచ్చిన నిధుల వివరాలతో కూడిన రిపోర్ట్ కార్డును ఇంటింటికీ చేరవేసి ఓటర్లలో నమ్మకాన్ని కలిగించారు.విపక్షాలు సైతం నివ్వెరపోయేలా:బండి సంజయ్ పడుతున్న శ్రమను, చెమటోడుస్తున్న తీరును చూసి ప్రత్యర్థి



పార్టీల నేతలు సైతం అబ్బురపడుతున్నారు. తనను గెలిపించిన కార్యకర్తల రుణం తీర్చుకోవడంలో ఆయన చూపుతున్న చొరవ అసామాన్యమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గత పంచాయతీ ఎన్నికల్లో ఇదే వ్యూహంతో 108 సర్పంచ్ స్థానాలను గెలుచుకుని రికార్డు సృష్టించిన సంజయ్, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే విజయ పరంపరను కొనసాగించేలా వాతావరణాన్ని సృష్టించారు.

**శభాష్ సంజయన్న.. కార్యకర్తల జేజేలు:**

కార్యకర్తలను లీడర్లుగా తయారు చేయడమే కాకుండా, వారి గెలుపు బాధ్యతను తన భుజాన వేసుకున్న బండి సంజయ్ గారిని చూసి కార్యకర్తలు "సాహో సంజయన్న.. నీవే మాకు అండదండ అంటూ కొనిడుతున్నారు. రాజకీయాల్లో విలువలు, కార్యకర్తల పట్ల బాధ్యత కలిగిన నాయకుడిగా బండి సంజయ్ సరికొత్త ఆదర్శాన్ని నెలకొల్పారు.

# మక్తల్ ఆరో వార్డు అభ్యర్థి మహదేవప్ప ఆత్మహత్య

## ఎన్నికకు ఒక్కరోజు ముందే ఉరేసుకుని మృతి

**మక్తల్,ఫిబ్రవరి10 నేషనలిస్ట్ వాయిస్**



మక్తల్ మున్సిపల్ ఎన్నికల్లో ఆరో వార్డు కౌన్సిలర్గా పోటీ చేస్తున బిజెపి అభ్యర్థి ఎరుకలి మహదేవప్ప ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మంగళవారం తెల్లవారు జామున నారాయణపేట జిల్లా మక్తల్లో జరిగింది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల మేరకు . మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు ఎస్టీలకు రిజర్వు కావడంతో ప్రధాన పార్టీలు ముగ్గురు సొంత అన్నదమ్ములనే రంగంలోకి దింపాయి. ఇందులో భారతీయ జనతా పార్టీ నుండి మహదేవ్ (43), కాంగ్రెస్ నుంచి అతడి అన్న పోటీలో ఉండగా.. బిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన వారి తమ్ముడు నామినేషన్ ఉపసంహరణ రోజున పోటీ నుంచి తప్పుకున్నాడు. పోటీలో ఉన్న ఇద్దరు అన్నదమ్ములు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అయితే, నిన్నటి నుంచి డబ్బు, మద్యం పంపిణీ జరుగుతుండడంతో.. 6వ వార్డులోనూ పంపిణీ చేయాలని పార్టీ శ్రేణులు కోరినట్లుగా సమాచారం. తాను లక్ష రూపాయలు మాత్రమే ఖర్చు చేయగలను.. మిగతాది తన వల్ల కాదని సోమవారం పార్టీ శ్రేణులకు ఆయన తేల్చి చెప్పినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో ఒత్తిడికి గురైన మహదేవప్ప ఈరోజు తెల్లవారుజామున తన ఇంట్లో ఉరేసుకొని మృతి చెందాడు. మహదేవప్ప ప్రధాన రాజకీయ పార్టీకి చెందిన అభ్యర్థి కావడంతో ఆ వార్డులో ఎన్నిక వాయిదా పడింది. మహదేవ్ మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రత్యర్థుల వేధింపులతోనే మహదేవ్ ఆత్మహత్య చేసుకున్నాడని అతడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు..

# కాల్వ శ్రీరాంపూర్‌లో ఓపెన్ ప్లాట్ల పరిశుభ్రతకు చర్యలు



**పెద్దపల్లి జిల్లా, ఫిబ్రవరి 10, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

కాల్వ శ్రీరాంపూర్ గ్రామంలో ఓపెన్ ప్లాట్ల పరిశుభ్రతకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. గ్రామంలోని రాచకొండ రాజయ్య, గోరేమియా, తన్నీరు హరిబాబు ప్లాట్లతో పాటు గోలి కేశవులు, తిరుపతి, రంగయ్యకు సంబంధించిన ఓపెన్ ప్లాట్లలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలు, ముళ్ల చెదలు, చెత్తను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. సర్పంచ్ బంగారి రమేష్ ఆధ్వర్యంలో ఈ శుభ్రత కార్యక్రమాలు కొనసాగాయి. ఉపసర్పంచ్ గోలి సుధాకర్‌తో పాటు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్లాట్లను పూర్తిగా చదును చేశారు. అలాగే సర్పంచ్ ఆదేశాల మేరకు సంబంధిత ప్లాట్ ఓనర్స్ స్వయంగా ముందుకు వచ్చి తమ ఓపెన్ ప్లాట్లను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న అన్ని ఓపెన్ ప్లాట్లు శుభ్రంగా ఉండాలని సూచించారు. ఇలా చేయడం వల్ల దోమల బెడదతో పాటు సర్పాలు, ఇతర ప్రమాదాల నుంచి ప్రజలకు రక్షణ లభిస్తుందని తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని





పేర్కొన్నారు.సర్పంచ్ సూచనలకు వెంటనే స్పందించి ప్లాట్లను శుభ్రం చేసిన ప్లాట్ ఓనర్స్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారంతో గ్రామం మరింత పరిశుభ్రంగా మారుతుందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి చర్యలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. గ్రామస్థులు ఈ శుభ్రత కార్యక్రమాన్ని స్వాగతించారు.

# అక్రమంగా కృష్ణా నీటిని తరలిస్తున్న ఆంధ్రా

## చోద్యం చూస్తున్న సిఎం రేవంత్ రెడ్డి

## బాబుకు గురు దక్షిణ సమర్పిస్తున్నట్లుగా ఉంది

## మాజీమంత్రి హరీష్ రావు తీవ్ర ఆరోపణలు

**హైదరాబాద్,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

కృష్ణా నదీ జలాలను ఏపీ అప్పనంగా తీసుకుపోతున్నదని..సీఎం రేవంత్ రెడ్డి మాత్రం జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని చోద్యం చూస్తున్నాడని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆరోపించారు. తాను పూర్తి ఆధారాలతో మాట్లాడుతున్నానని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రావు అన్నారు. ఏపీ ఇష్టారాజ్యంగా కృష్ణా నీళ్లను తీసుకుపోతున్నది. తెలంగాణ ఇరిగేషన్ శాఖ కేఆర్ఎంబీకి రాసిన లేఖ ఇది. దీని ప్రకారం 664 టిఎంసీలు అంటే 80శాతం నీళ్లు ఏపీ వాడుకున్నది. ఇంతగా ఏపీ వినియోగిస్తుంటే ముఖ్యమంత్రి, నీళ్ల మంత్రి ఏం చేస్తున్నడని హరీష్ రావు ప్రశ్నించారు. 28 జనవరి నాడు తాత్కాలిక ఒప్పందం 66:34 ప్రకారం దాటి ఏపీ ఇప్పటికే 664 టీఎంసీలు వాడుకున్నదని హరీష్ రావు తెలిపారు. ఇంకా రెండు రోజుల్లో ఏపీ వినియోగం వాటా దాటుతుంది అని కేఆర్ఎంబీకి లేఖ రాసింది.వెంటనే బోర్డు మీటింగ్ పెట్టండి, ఏపీ నీటి దోపిడిని ఆపండి అని ఈఎన్సీ రాసిన లేఖలో ఉంది. 28న లేఖ రాసిండు, 31న ఈఎన్సీ రిటైర్ అయ్యారు.ఈఎన్సీ రిటైర్ అయిన తర్వాత వారం రోజుల దాకా పోస్టు నింపలేదు.లెక్కకు మించి నీళ్లు తీసుకుపోతుంటే మనకు ఈఎన్సీ పోస్టు నింపలేదు.వారం రోజుల తర్వాత మీడియా ప్రశ్నిస్తే పోస్టు నింపింది.బోర్డు మెంబర్ ఆయన. ఖాళీ పోస్టు ఎందుకు పెట్టారు.వాటా కుదరలేదా..? మాట కుదరలేదా.. ? వారం రోజులు ఎందుకు ఖాళీగా ఉంచారు.. రాష్ట్ర ప్రయోజనాలు ఈ ప్రభుత్వానికి పట్టదా.. ? అని హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్‌కు గురువు గారు ఉన్నరని భయం. శ్రీశైలం, నాగార్జున సాగర్ నుంచి నీళ్లు తరలించుకుపోతుంటే ఈ ప్రభుత్వం కండ్లు మూసుకు ప్రవర్తిస్తున్నదని మండిపడ్డారు. వేసవి వస్తున్నది, తెలంగాణకు నీటి అవసరాలు ఉన్నయి. పంటలకు, పారిశ్రామిక అవసరాలు ఉన్నాయన్నారు. తెలంగాణ అవసరాలు పట్టించుకునే బాధ్యత ఈ ప్రభుత్వానికి లేదా..? తాత్కాలికంగా అయినా మనం 34శాతం వినియోగించుకోవాలి కానీ వినియోగించుకున్నది 20 శాతం వాటా. మన రాష్ట్రానికి 174 టీఎంసీలు వాడుకునేది ఉన్నది. అయినా వినియోగించుకోరు. ఈ రోజుకు కూడా ఏపీ 1.5 టీఎంసీల నీళ్లు తీసుకుపోతున్నది. మన పంటలు ఏం కావాలె. మహబూబ్ నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లో పంటల పరిస్థితి ఏం కావాలి. సర్కారు నడుపుతున్నరా..? సర్కస్ నడుపుతున్నరా..? అని ధ్వజమెత్తారు. అడగాల్సిన రేవంత్ రెడ్డి అడగడు, హక్కులు కాపాడాల్సిన కేఆర్ఎంబీ ఏపీని ప్రశ్నించదు. బీజేపీ ప్రభుత్వం చేతిలో కేఆర్ఎంబీ ఉన్నది. రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేసీఆర్ మీద పడి ఏడ్వడం తప్పిదే..నీళ్ల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి ఎందుకు మాట్లాడరు..? కేఆర్ఎంబీని ఎందుకు నిలదీయరన్నారు. అడ్డగోలుగా ఏపీకి నీళ్లు తరలిస్తూ తెలంగాణ రైతుల నోళ్లు కొడుతున్నరు. బీజేపీ, కాంగ్రెస్ మధ్య ఉన్న బంధం ఏమిటి..? రేవంత్, కిషన్ రెడ్డి కలిసి తెలంగాణ గొంతు పిసుకుతారా..? చంద్రబాబు, రేవంత్ మధ్య ఫెవికాల్ బంధం ఉండొచ్చు కానీ రాష్ట్ర హక్కులను ఆంధ్రాకు ఎందుకు రాసిస్తున్నరని ప్రశ్నించిన హరీష్ రావు.

# శంకర్పల్లి మండలంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ధీమా

- ఇంటింటి ప్రచారంలో ప్రజల తీర్పు స్పష్టం: "కేసీఆర్ మా దేవుడు"
- తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టిన నాయకుడు కేసీఆర్ ప్రజల భావోద్వేగం
- ఈసారి శంకర్పల్లిలో బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని స్పష్టం

**నేషనలిస్ట్ వాయిస్ శంకర్పల్లి న్యూస్**

**ఫిబ్రవరి 11**

శంకర్పల్లి మండలంలో రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు ధీమాగా ప్రకటించారు. తాను స్వయంగా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల స్పందనను గమనిస్తున్నానని చెప్పారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలు బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని ఆమె తెలిపారు. ఈసారి ఎన్నికల్లో ఎలాంటి సందేహాలకు అవకాశం లేదని అన్నారు. శంకర్పల్లి మండలంలో బీఆర్ఎస్ గెలుపు ఖాయమని స్పష్టం చేశారు.

ఇంటింటి ప్రచారంలో ప్రజలు ఒకటే మాట చెబుతున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. "కేసీఆర్ మా దేవుడు" అని ప్రజలు భావోద్వేగంతో చెప్పుకుంటున్నారని ఆమె అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడిపై ప్రజలకు అపారమైన ప్రేమ ఉందని చెప్పారు. ఆ ప్రేమే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు బలంగా మారుతోందని పేర్కొన్నారు.తెలంగాణ సాధన ఉద్యమం ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేసిందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆ ఉద్యమానికి నాయకత్వం వహించిన కేసీఆర్ పాత్రను ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని చెప్పారు. చావు నోట్లో తల పెట్టి ఉద్యమాన్ని ముందుకు నడిపిన నాయకుడు కేసీఆర్ అని ఆమె గుర్తుచేశారు. అందుకే ప్రజలు ఆయనను దేవుడితో సమానంగా చూస్తున్నారని తెలిపారు.తెలంగాణ ఏర్పాటుకు ముందు ఎన్నో పార్టీలు ఉన్నా రాష్ట్రం కోసం గట్టిగా పోరాడిన నాయకుడు లేడని ప్రజలు చెబుతున్నారని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కానీ కేసీఆర్ మాత్రం ఒక్క అడుగు కూడా వెనక్కి వేయలేదని చెప్పారు. ఉద్యమం కోసం ఎన్నో కష్టాలు భరించారని, ఎన్నో అవమానాలు ఎదుర్కొ న్నారని తెలిపారు. ఈ త్యాగాలే ఈరోజు ప్రజల విశ్వాసంగా మారాయని అన్నారు. శంకర్పల్లి మండలంలోని గ్రామాలు, కాలనీల్లో బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో స్పష్టమైన అనుకూలత కనిపి స్తోందని ఆమె అన్నారు. ప్రత్యర్థి పార్టీల మాటలను ప్రజలు పట్టించుకోవడం లేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం, తెలంగాణ ఆత్మగౌరవం అన్న అంశాల్లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన పనులే ప్రజల తీర్పుగా మారాయని తెలిపారు. ఈసారి శంకర్పల్లి మండలంలో బీఆర్ఎస్ జెండా తప్పకుండా ఎగురుతుందని సబితా ఇంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల మనసుల్లో తీర్పు ఇప్పటికే ఖరారైందని అన్నారు. పోలింగ్ రోజున అది ఓట్ల రూపంలో బయట పడుతుందని చెప్పారు. బీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు.కేసీఆర్ నాయకత్వం అంటే ప్రజలకు భరోసా అని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మాటలకన్నా పనితీరే కేసీఆర్ ప్రత్యేకత అని చెప్పారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని తెలిపారు. ఈ అభివృద్ధి ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని ఆమె అన్నారు. రైతులు, మహిళలు, యువత, పేదలు అన్నివర్గాలూ లబ్ధి పొందారని చెప్పారు. ఈ అనుభవాలే ప్రజలను బీఆర్ఎస్ వైపు మరింత దగ్గర చేస్తున్నాయని తెలిపారు.

శంకర్పల్లి మండలంలో రాజకీయ వాతావరణం పూర్తిగా బీఆర్ఎస్‌కు అనుకూలంగా ఉందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోందని చెప్పారు. కార్యకర్తలు నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ సమిష్టి కృషే విజయానికి మార్గం వేస్తుందని అన్నారు.తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకుడు కేసీఆర్ అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి వచ్చిన గుర్తింపు కేసీఆర్ నాయకత్వం వల్లేనని చెప్పారు. ప్రజలు ఈ విషయాన్ని బాగా అర్థం చేసుకున్నారని తెలిపారు. అందుకే ఆయనపై నమ్మకం చెక్కుచెదరలేదని అన్నారు.





# అమ్మవారి కృపతో గ్రామం అంతా చల్లంగా ఉండాలి

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్నశంకరంపేట ఫిబ్రవరి 10**

చిన్నశంకరంపేట మండలంలోని సూరారం గ్రామంలో వార్షికోత్సవ సందర్భంగా చివరి రోజు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ రేణుక మాత ఎల్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. మూడు రోజులుగా పాటు శ్రీ రేణుక మాత ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించి ముగిసాయి. ఈ సందర్భంగా రాత్రి అమ్మవారికి మహిళలు బోనాలు సమర్పించారు గౌడ సంఘం సభ్యులతో గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి కృపతో గ్రామంలో పాడిపంటలు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు పాలకవర్గ సభ్యులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చందాపూర్ వాగు శివారులో మహిళా అస్తికలు గుర్తింపు

## - ఎస్సై నారాయణ గౌడ్

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్నశంకరంపేట ఫిబ్రవరి 10**


గత సంవత్సరం ఆగస్టు నెలలో తప్పిపోయిన మహిళ అస్థికలను మంగళవారం చిన్న శంకరంపేట మండలం చందాపూర్ శివాల్లోని వాగులో గుర్తించినట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. మనోహరాబాద్ మండలం పరికి బండ గ్రామానికి చెందిన కవిత గా భావిస్తున్నట్లు తెలిపారు. నేర స్థలంలో మృతురాలికి చెందిన చీర, జాకెట్, పూస్తే లభించిందని తెలిపారు.




# సహజ వనరులను లూటీ చేస్తున్న పట్టించుకోని అధికారులు

## - సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మరపల్లి మల్లేష్

**చిట్యాల, ఫిబ్రవరి 10 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్ :**



చిట్యాల మండలంలోని నవాబుపేట శివారుకు సంబంధించిన టేకుల బోడుగుట్టకు సంబంధించి కొంత మంది అక్రమంగా మట్టిని తరలిస్తు గుట్ట నులూటి చేస్తున్న చూసి చూడ నట్లుగా అధికారులు వ్యవహరిం చడంతో ఇష్టానుసారంగా వారి దందా కొనసాగుతుందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు. అక్రమార్కులు వారు తీసుకున్న పర్మిషన్ కంటే ఎక్కువ మొత్తంలో మట్టిని తరలిస్తూ సహజ వనరులను దోచు కుంటు గుట్టలు ఖాళీ చేస్తు న్నారని ఆరోపించారు . ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా ఉండడం తోనే ఇదంతా జరుగు తుందని. అక్రమ మట్టి తరలింపు విషయం అధికారులకు తెలిసినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిం చడం వల్ల సహజ వనరుల లూటీ అవుతుందని ఆరోపించారు భవిష్య త్తులో పర్యావరణం దెబ్బ తింటుందని దాంతో మానవ మనుగడకు ముప్పు ఏర్పడుతుందన్నారు. పర్యావరణముప్పుతో సకాలంలో వర్షాలు కురవక పంటలు పండక మానవ జీవనానికి ప్రమాదం వాటిల్లుతుందని అన్నారు. టేకుల బోడు గుట్టను అక్రమంగా పట్టాలు చేయడం దాని పక్కన ఉన్న విస్తారంగా ఉన్న భూములపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను కాపాడాలని మట్టి అక్రమార్కుల దందాపై తక్షణమే చర్యలు చేపట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు



# జన్నారం పీహెచ్సీ ని అకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత

**జన్నారం 10ఫిబ్రవరి (నేషనలిస్ట్ వాయిస్)**

జన్నారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగావైద్యులు, వైద్య సిబ్బందితో వైద్య ఆరోగ్య కార్యక్రమాల పైన సమీక్ష నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు,వ్యాక్సినేషన్ కార్యక్రమము,వ్యాక్సిన్ నిలువలను ప్రతి బుధవారము, శనివారము వ్యాక్సినేషన్ కార్యక్రమాలను100శాతం పూర్తి చేయాలని, సరైన సమయంలో టీకాలు అందించాలని ఆదేశించారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య కార్యక్రమాల పైన టార్గెట్ల పైన వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఉప కేంద్రం పరిధిలో వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని, వారికి కేటాయించిన గ్రామాలలో సందర్శనలు చేయాలని, ఇంటింటికి తిరిగినప్పుడు తల్లులు, గర్భవతులు వృద్ధులు, చిన్న పిల్లలతో మాట్లాడడం వారికి వైద్య ఆరోగ్య కార్యక్రమాల గురించి తెలియజేయాలని, ముఖ్యంగా వాతావరణ మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కీటక జనిత వ్యాధులైన దోమలు కుట్టడం ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా లాంటివి ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీ సర్పంచుల సహకారంతో ముందస్తు చర్యల్లో భాగంగా పరిసరాల పరిశు భ్రత ఫ్రైడే పాటించడము చేయాలని, అదేవిధంగా అసంక్రమణ వ్యాధుల్లో భాగంగా జీవనశైలిలో మార్పుల ద్వారా వచ్చే వ్యాధులు 30 సంవత్సరముల పైబడిన వారందరికీ పరీక్షలు చేయాలని,డయాబెటిస్ రక్తపోటు బిపి క్యాన్సర్ లాంటివి తొందరగా గుర్తించడము,చికిత్సలు అందించడం అవగాహన కలిగించడం చేయాలని సూచించారు. అదే విధంగా క్షయ నియంత్రణలో భాగంగా మారుమూల ప్రాంతాలలో మొబైల్ ఎక్రే ద్వారా పరీక్షలు చేస్తున్నట్లు తెలియజేశారు. ముఖ్యంగా ఆరోగ్య అవగాహన శిబిరాలను పెట్టాలని, జిల్లా మాస్ మీడియా అధికారికి బుక్క వెంకటేశ్వర్ కు ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ఉమశ్రీ. వైద్య సిబ్బంది సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు. డిపిఓ ప్రశాంతి, సిబ్బంది పాల్గొన్నారు. వైద్యులు వైద్య సిబ్బంది ద్వారా అందిస్తున్న సేవల పైన సంతృప్తి వ్యక్తం చేసినారు అదేవిధంగా ఫార్మాసిస్టు ద్వారా మందుల నిలువలను రోజువారీగా పరీక్ష





చేయాలని ఈ సంజీవని పోర్టల్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించినారు. మారుమూల ప్రాంతాల్లోని ప్రభావిత ప్రాంతాలలో వైద్య శిబిరములను ఏర్పాటు చేయాలని ఆశ్రమ పాఠశాలలు రెసిడెన్షియల్ పాఠశాలలో వైద్య శిబిరములను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా వంటగదులను అందిస్తున్న వంట పదార్థాలను చూడాలని ఆదేశించారు.

# జగద్గిరిగుట్ట పోలీసుల పనితీరు భేష్

## నిందితులను 24 గంటల్లోనే పట్టుకున్న సీఐ వెంకటేశం బృందం

**జగద్గిరిగుట్ట, 10 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

జూనియర్ న్యాయవాది రవితేజపై దాడి చేసిన గంజాయి ముఠాను కేవలం 24 గంటల్లోనే గుర్తించి, అదుపులోకి తీసుకున్న జగద్గిరిగుట్ట పోలీసుల పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల సత్వర స్పందనకు నిదర్శనంగా జూనియర్ న్యాయవాదుల బృందం మంగళవారం జగద్గిరిగుట్ట సీఐ వెంకటేశం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ఎస్సై అప్పారావు మరియు ఇతర సిబ్బందిని ఘనంగా సన్మానించారు.

**చట్టం ముందు ఎవరూ అతితీతులు కారు - సీఐ వెంకటేశం:**

ఈ సందర్భంగా సీఐ వెంకటేశం మాట్లాడుతూ.. న్యాయవాదులు మరియు పోలీస్ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పనిచేస్తే నేరస్తులపై మరింత కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చని అన్నారు. సమాజంలో గంజాయి సేవించి అమాయకులను ఇబ్బంది పెట్టే ముఠాల పట్ల తెలంగాణ ప్రభుత్వం అత్యంత కఠినంగా ఉందని, అలాంటి వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

**అడ్వకేట్ రక్షణ చట్టం అమలు చేయాలి - బాధితుడు రవితేజ:**

బాధితుడైన జూనియర్ న్యాయవాది రవితేజ మాట్లాడుతూ.. తనపై దాడి చేసిన గంజాయి ముఠాను వెంటనే పట్టుకున్నందుకు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 'అడ్వకేట్ రక్షణ చట్టాన్ని' త్వరితగతిన అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని వేడుకున్నారు. తమకు అండగా నిలిచిన బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వై. కొండల్ రెడ్డి, కూకట్పల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవర్ధన్ రెడ్డి మరియు సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ముఖ్య నేతల సన్మానం:**

పోలీసులతో పాటు ఈ సమస్య పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించిన వై. కొండల్ రెడ్డి మరియు క్రాంతి కుమార్‌లను కూడా న్యాయవాదులు సన్మానించారు.








**పాల్గొన్న వారు:**

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్స్ మాజీ అధ్యక్షుడు వై. కొండల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ క్రాంతి కుమార్, న్యాయవాదులు రవితేజ, అడ్వకేట్ మహమ్మద్ సఫివుద్దీన్, గోవర్ధన్ రెడ్డి, డిభోర, సుమీ రాణి, కార్తిక, సాధన, గోవర్ధన్, మధు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

## - కాంగ్రెస్ చర్యలపై ఇసికి బిఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**హైదరాబాద్,ఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల వేళ అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కుతోందని భారత రాష్ట్ర సమితి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కురువ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినిని కలిసి, అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై సమగ్ర వినతి పత్రాన్ని సమర్పించింది. మున్సిపల్ ఎన్నికల్లో ఓటమి తప్పదని తెలిసి కాంగ్రెస్ నేతలు అడ్డదారులు తొక్కుతున్నారని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రచారం ముగిసినా.. అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ఓటర్లను ప్రభావితం చేస్తున్నారని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సురివి యాదయ్య గౌడ్, పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి సదానంద్ తదితరులు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో అధికార పార్టీకి చెందిన ఒక మంత్రి గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, ట్రెజరీ అధికారులు, నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. ఇది అధికార దుర్వినియోగానికి పరాకాష్ట అని వారు మండిపడ్డారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. వన్ టౌన్ మరియు రూరల్ సీఐలు కాంగ్రెస్ నాయకులు పంచుతున్న మద్యం, డబ్బుకు రక్షణ కల్పిస్తూ..ప్రచారం చేసుకుంటున్న బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అధికార పార్టీ నాయకులు పోలీసుల అండతో ప్రతిపక్ష పార్టీల ఓటర్లను, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు ఫిర్యాదు చేశారు. స్వేచ్ఛాయుతమైన ఎన్నికలకు అవకాశం లేకుండా చేస్తున్నారని కమిషన్‌కు వివరించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎన్నికల విధుల్లో పక్షపాతంగా వ్యవహరిస్తున్న పోలీసు అధికారులను వెంటనే బదిలీ చేయాలి. క్షేత్రస్థాయిలో వీడియో ఫుటేజీలను పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. సామాన్య ఓటరు భయం లేకుండా ఓటు వేసేలా తటస్థ వాతావరణాన్ని కల్పించాలని కోరారు.

# ఓడినా మాట తప్పని నేత

## ఆడపిల్ల పుడితే రూ.5వేలు..

## మరణిస్తే రూ.10వేలు అందజేసిన గాజుల మహేష్

**శంకరపట్నం, 10 ఫిబ్రవరి నేషనలిస్ట్ వాయిస్**

రాజకీయాల్లో గెలిచిన వారే వాగ్దానాలు మర్చిపోయే ఈ రోజుల్లో.. ఓడిపోయినా సరే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని తన ఉదారతను చాటుకున్నారు శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ కాంగ్రెస్ నాయకుడు గాజుల మహేష్. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలైనప్పటికీ, ఎన్నికల సమయంలో ఎస్సీ కాలనీ వాసులకు ఇచ్చిన హామీని ఆయన నెరవేరుస్తున్నారు.

**ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక సాయం:**


ఎన్నికల ప్రచార సమయంలో ఎస్సీ కాలనీలో ఎవరికైనా ఆడపిల్ల జన్మిస్తే రూ.5,000 మరియు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సాయం చేస్తానని మహేష్ మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారం:లి కాలనీకి చెందిన దాసారపు తిరుపతికి ఆడపిల్ల జన్మించగా, ఆ కుటుంబానికి రూ. 5,000 అందజేశారు.లి ఇటీవల అనారోగ్యంతో మరణించిన పేద కుటుంబానికి చెందిన కాసర్ల సమ్మయ్య కుటుంబానికి మంగళవారం కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో రూ. 10,000 నగదును అందజేసి ఆ కుటుంబాన్ని పరామర్శించారు.

**గ్రామస్తుల ప్రశంసలు:**

పదవి ఉన్నా లేకపోయినా ప్రజా సేవ చేయాలనే తపనతో, తన సొంత నిధులతో పేదలను ఆదుకుంటున్న గాజుల మహేష్‌ను మొలంగూర్ గ్రామస్తులు వేనోళ్ల ప్రశంసిస్తున్నారు. "ఓడినా గెలిచినా మన మధ్య ఉండే నాయకుడు అంటూ కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**పాల్గొన్న ముఖ్య నాయకులు:**

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దండు రాజేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నేరెళ్ల సంతోష్ కుమార్, ఉపాధ్యక్షుడు కల్లూరి సంతోష్ కుమార్, వార్డు సభ్యులు చిట్ల శ్రీరాములు, సీనియర్ నాయకులు గాజుల శ్రీనివాస్, పెంట సాంబయ్య, తుమ్మ వెంకటపతి, రాయిని రమేష్, చీకట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నకు తప్పని యూరియా తిప్పలు !

## - ఫర్టిలైజర్ యాప్ తో రైతులకు తీవ్ర ఇబ్బందులు
## - యాప్ లో యూరియా బుక్ చేసుకున్న షాపులో సర్వర్ లేక ఇబ్బంది పడుతున్న రైతులు

**చిట్యాల ఫిబ్రవరి 10 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలంలో వివిధ గ్రామాల్లో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం యూరియా కోసం ప్రత్యేకమైన ఫర్టిలైజర్ యాప్ లో యూరియా బుక్ చేసుకుని షాప్ ల వద్ద రైతులు యూరియా కొనుగోలు చేయాలని యాప్ ను ప్రవేశపెట్టింది కానీ రైతులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుంది ఈ యాప్ లో సరియైన బస్తాలు లేక ఎదురుచూస్తూ ఎదురుచూస్తూ బస్తాలు దొరికినా కూడా షాప్ ల వద్ద ఆధార్ కార్డుతో సర్వర్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు షాప్ ల వద్ద ఉన్న బయోమెట్రిక్ లో సాఫ్ట్వేర్ ప్రాబ్లం తో రైతులకు సరి అయిన టైంలో షాపు యజమానులు యూరియా అందించలేకపోతున్నారు మొగుళ్లపల్లి టేకుమట్ల చిట్యాల మండలాలకు యూరియా బస్తాల కోసం ప్రవేశపెట్టిన సాఫ్ట్వేర్ యాప్ లో ఎప్పుడు రైతులు యాప్ ఓపెన్ చేసి చూసిన స్టాక్ లేనట్టుగా కనిపించడంతో రైతులు తీవ్ర నిరాశ చెందుతున్నారు యాప్ లో యూరియా స్టాక్ కనిపించిన కొద్ది క్షణాల్లోనే తెలిసిన యువ రైతులు ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న రైతులు మాత్రమే యూరియా బస్తాలు బుక్ చేసుకుంటున్నారు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లేని రైతులు అలాగే ఈ యాప్ వినియోగించుకోవడం తెలవని రైతులు హరిగోశ పడుతున్నారని రైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో ఎప్పుడు లేని విధంగా యూరియా ఈ విధంగా రైతులకు అందించడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆరు కాలం కష్టం చేసి పంట పండించుకుందామని ఆశతో రైతులకు యూరియా దొరకక తీవ్ర మనస్థాపం చెందుతున్నారు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు ఆలోచించి యూరియాను రైతులకు అందించే విధంగా ఆలోచించాలని రైతుల కోరుతున్నారు ఎలాంటి షరతులు



లేకుండా పంటలు పండించే రైతులకు యూరియా కొరత లేకుండా షాప్ ల లో అందించాలని రైతులు మండిపడుతున్నారు షాపుల వద్దని గంటల తరబడి వేచి ఉండి ఎప్పుడు వ్యవసాయం చేసుకోవాలని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఎన్నడూ లేని విధంగా ఈ విధంగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు మండిపడుతున్నారు ఒక యూరియా బస్తా కోసం ఎన్ని రోజులని ఎదురు చూడాలని రైతుల మండిపడుతున్నారు షాపులలో ఎరువు బస్తాలు ఉన్న కానీ షాపు యజమానులు వివిధ మండలాల్లో గ్రామంలో రైతులు బుక్ చేసుకున్నారని మీకు బుక్ చేసుకొని వస్తానే యూరియా ఇస్తామని యజమానులు చెప్పడంతో దిక్కుతోచక రైతులు తలలు పట్టుకుంటున్నారు ఈ యాప్ తొలగించి పంట పండించే రైతులకు యూరియాను అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు

# బాధిత కుటుంబానికి సహాయం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 10.**

బయ్యారం మండల కేంద్రం ఐదవ వార్డులోనీ మబ్బు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.మృతుని కుటుంబాన్ని 5వ వార్డు సభ్యులు కత్తి రమేశ్ రాజా పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆ కుటుంబానికి తన వంతు సహాయంగా బియ్యం అందించారు.ఈ యొక్క కార్యక్రమంలో టీచర్ ఇస్లావత్ లాలు, బయ్యారం మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దాసరి శ్రీదర్, పోతురాజు విజయ్ రాజు,కందిపాటి నాగరాజు,మబ్బు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించిన పెద్ది కృష్ణమూర్తి యువసేన

**దేవరుప్పులఫిబ్రవరి10నేషనలిస్ట్ వాయిస్**

దేవరుప్పుల : దేవరుప్పుల మండల కేంద్రంలోని ప్రధాన రహదారి చౌరస్తాలో సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ జన్మదినం సందర్భంగా చౌరస్తాలో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సాయి ప్రకాష్, ఉప్పుల అనిల్, చిలుకూరి నర్సయ్య, తోటకూరి రమేష్, గోడిశాల శ్రీను, పత్తేపురపు శేఖర్, రుద్రోజు చారి, పెద్ది రంజిత్, ఆకుల సంతోష్, అఖిల్ రెడ్డి, యాకస్వామి యువజన నాయకులు తదితరులు పాల్గొని సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు .



# పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో సుదీర్ఘ ప్రయాణం పుస్తకావిష్కరణ

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 10.**

బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామంలో కామ్రేడ్ దొరన్న స్మారక భవన్లో ప్రగతిశీల మహిళా సంఘం మండల అధ్యక్షురాలు బొల్లం సోమక్క అధ్యక్షతన మహిళా చట్టాల అనుభవాలు న్యాయం కోసం సుదీర్ఘ ప్రయాణం పుస్తక ఆవిష్కరణ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఊకె పద్మక్క మాట్లాడుతూ దేశంలో మహిళలపై రోజురోజుకు దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని,వీటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని,మహిళలకు ఎన్ని చట్టాలు ఉన్నా అందని ద్రాక్ష పండు లాగానే మిగిలాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్ని చట్టాలు చేసినా అమలుకు నోచుకోవడం లేదు నేటికీ మహిళలు అనేక అవమానాలకు,హింసలకు,గ్యాంగ్ రేపులకు,హత్యలకు,అణిచివేతకు బలైపోతున్నారని ప్రభుత్వాలు చట్టాలు మాత్రం చోద్యం చూస్తున్నారని విమర్శించారు.నేటికీ దేశంలో దళిత అణగారిన మహిళలకు రక్షణ లేకుండా పోయిందని జీవించే హక్కును కూడా అరించి వేస్తున్నారని బానిస సమాజంలో కూడా లేనివిధంగా బావిలో నీళ్లు ముట్టుకున్నారని చెరువులో స్నానం చేశారని మహిళలని విపరీతంగా కొట్టుకుంటూ చిత్ర హింసలకు గురిచేసిన మహిళా హక్కుల చట్టాలు ఉన్నప్పటికీ మహిళలకు రక్షణ రోజురోజుకు కరువైపోతుందని దీనంతటికీ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలే కారణమని విమర్శించారు.ముఖ్యంగా దేశంలో హిందుత్వ మతోన్మాద ఫాసిస్టు విధానాల ఫలితంగానే మహిళలపై ఇలాంటి దారుణాలు హత్యలు జరుగుతున్నాయని వారన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో మహిళలందరూ ఐక్యంగా నడుంబిగించి స్త్రీ పురుష సమానత్వం కోసం పోరాడుతూనే మహిళలపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాల. హత్యలకు వివేక్షతలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని మహిళలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సెగ్గం సమ్మక్క బచ్చలిరత్న రావుల వెంకటమ్మ,సింగ్ విజయ,యాస పద్మ,కన్నెబోయిన సుజాత,దిడ్డి అండమ్మ,సింగు ఉపేంద్ర,బెల్లీ పూలమ్మ,కొత్త ఉపేంద్ర,గట్టిగొర్ల నర్సమ్మ,తాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ బస్ అగ్ని ప్రమాదంపై విచారణ ఏది

## - బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్

**చిట్యాల ఫిబ్రవరి 10 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండలం చల్లగరిగే గ్రామానికి చెందిన రైసింగ్ సన్ స్కూల్ వ్యాను ఫిట్నెస్ లేని బస్ లను తనిఖీ చేయకుండా ఆర్టిఏ అధికారులు మామూళ్ల మత్తును ఉండడం ద్వారాగత నాలుగు రోజుల క్రితం స్కూల్ నుండి పిల్లలను ఇంటికి తీసుకొచ్చే క్రమంలో జూకల్ గ్రామ శివారులో గల ఒకసారిగా మంటలు చెల్లరేగడంతో అందులోనున్న స్కూలు విద్యార్థి విద్యార్థులు కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు మరియు బస్ డ్రైవర్ కిందికి దింపడంతో తల్లిదండ్రులు ఎలాంటి ప్రాణాష్టం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు ఈ ఘటన జరిగి మూడు రోజులు అవుతున్న కూడా ఇప్పటివరకు కూడా అధికారులు స్కూల్ యజమాన్యంపై విచారణ జరపకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని బుర్ర వెంకటేష్ గౌడ్ ఆరోపించారు సంబంధిత మండల విద్యాశాఖ అధికారులు మరియు జిల్లా డిఈఓ అధికారులు కూడా ప్రైవేట్ స్కూలు తనిఖీ చేయకుండా మామూళ్ల మత్తులో ఉన్నారని విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తు ఇబ్బందికరంగా మారిందని ఆ పాఠశాల స్కూలు వ్యాన్ లో విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ప్రాణాపాయం లేదని కానీ ఒకవేళ ఏదైనా సంభవిస్తే వారి తల్లిదండ్రులకు తీరని శోకంగా మారేదని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్కూల్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బుర్ర వెంకటేష్ గౌడ్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజనాల రవీందర్ మణికుమార్ సదానందం శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించిన బయ్యారం సర్పంచ్

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ ,ఫిబ్రవరి 10.**

బయ్యారం మండల కేంద్రంలో గాంధీ సెంటర్ లో క్రీడామైదానంలో ఖమ్మం, కొత్తగూడెం,మహబూబాబాద్,మూడు జిల్లాల స్థాయి క్రికెట్ పోటీలను రిబ్బన్ కట్ చేసి క్రీడలని ప్రారంభించిన బయ్యారం సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్.ఈ పోటీలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లసానికి, దొహదపడుతాయని,క్రీడల వల్ల యువతలో పట్టుదల,జీవితంలో ఉన్నత స్థాయి క్రీడాకారులుగా ఎదుగుదలకి ఉపయోగపడుతుందని అన్నారు.బయ్యారం మండల కేంద్రంలో మూడు జిల్లాల స్థాయి నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.క్రీడాకారులకు ఎప్పుడు వెన్ను ధన్నుగా ఉంటానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా,నాయిని శ్రీనివాస్ రెడ్డి,మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి,జిల్లా కిసాన్ సెల్ ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటేశ్వరరావు,వార్డు సభ్యురాలు పెద్దిని శాంత,బట్టు ఉమా, భవాని,పుట్టగుంట సత్తిబాబు, ఆకునూరి సూర్యనారాయణ,రామగిరి వెంకటేశ్వర్లు,తగిర వెంకట్ రెడ్డి, గుగులోత్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.



# చెట్టును డీకొన్న స్కూల్ బస్

## - తృటిలో తప్పిన పెను ప్రమాదం

**నేషనలిస్ట్ వాయిస్ మల్లాపూర్ ఫిబ్రవరి 10**

మండలంలోని ఒబులాపూర్ ఎల్లమ్మ ఆలయం సమీపంలో మంగళవారం సాయంత్రం ఘోర ప్రమాదం తృటిలో తప్పింది.స్కూలు నుండి 36 మంది విద్యార్థులను తీసుకొని వెళ్తున్న శ్రీ విజయ సాయి సెంట్రల్ హై స్కూల్ కు చెందిన బస్, ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయే ప్రయత్నంలో అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కొత్త ధాం రాజ్ పల్లి గ్రామానికి చెందిన హనీష్ (2వ తరగతి విద్యార్థి) కు గాయాలు అయ్యాయి. వెంటనే స్పందించిన స్థానికులు బాలుడిని అంబులెన్స్ ద్వారా మెట్‌పల్లి లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో బస్‌లో మొత్తం 36 మంది విద్యార్థులు ఉన్నారని సమాచారం. పెను ప్రమాదం తప్పడంతో తల్లిదండ్రులు, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.




# సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కోఆర్డినేషన్ సమావేశం

**జన్నారం10ఫిబ్రవరి ((నేషనలిస్ట్ వాయిస్ )**

ఈ నెల 18న జిల్లా కేంద్రంలో బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను అధికారికంగా జరుపుటకు జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఐటీడిఏ పివో యువరాజ్ మర్మాట్, ఐటీడిఏ డిడి జాదవ్ అంబాజీ ల ఆధ్వర్యంలో కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో బంజారా సమాజ పెద్దలతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాజయంతి ఉత్సవాల విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. సమావేశంలో ఉత్సవ సమితి అధ్యక్షుడు రాథోడ్ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కోఆర్డినేషన్ సమావేశం ఉత్సవ సమితి అధ్యక్షుడు రాథోడ్ భీంరావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోత్ గజానంద్ నాయక్, జనరల్ సెక్రటరీ వినాయక్ రావ్ చౌహన్, గౌరవ అధ్యక్షుడు జాదవ్ కృష్ణ నాయక్, అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జై సింగ్ రాథోడ్,బంజారా యువసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సంజీవ్ నాయక్, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు హిరలాల్ రాథోడ్, రాథోడ్ గణేష్, మానజీ, ఆడే సురేష్, నేతవత్ రాందాస్,జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, జాదవ్ సుభాష్, అడ్వకెట్ జగన్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డీ నాయక్, సర్పంచ్ జమున,, షేశేరావ్, సుభాష్, గోపాల్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. భీంరావ్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోత్ గజానంద్ నాయక్, జనరల్ సెక్రటరీ వినాయక్ రావ్ చౌహన్, గౌరవ అధ్యక్షుడు జాదవ్ కృష్ణ నాయక్, అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జై సింగ్ రాథోడ్,బంజారా యువసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సంజీవ్ నాయక్, ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులుఉపాధ్యక్షులు హిరలాల్ రాథోడ్, రాథోడ్ గణేష్, మానజీ, ఆడే సురేష్, నేతవత్ రాందాస్,జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్, జాదవ్ సుభాష్, అడ్వకెట్ జగన్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డీ నాయక్, సర్పంచ్ జమున,, షేశేరావ్, సుభాష్, గోపాల్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# ఫిబ్రవరి 15న భారత్, పాకిస్తాన్ జట్ల పోరు!

తప్పని పరిస్థితుల్లో పాకిస్తాన్ తోక ముడిచింది. మేకపోతు గాంభీర్యం ప్రదర్శించినా చివరికి తన నిర్ణయం మార్చుకోవలసి వచ్చింది. పాకిస్తాన్ ప్రభుత్వం తమ జట్టు టీ20 ప్రపంచ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడదని ఫిబ్రవరి 1న ప్రకటించింది. కొన్ని రోజుల హైడ్రామా తర్వాత, పాకిస్తాన్ జట్టు టీమిండియాతో మ్యాచ్ ఆడుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. మొదట పాక్ కి 3 కండీషన్లు పెట్టింది. అయితే ×జజ వాటిని అంగీకరించలేదు. దాంతో చివరికి పాకిస్తాన్ ప్రభుత్వం, పీసీబీ దిగి రావాల్సి వచ్చింది. ఇప్పుడు భారత్, పాకిస్తాన్ మ్యాచ్ కోసం ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రేమికులు ఎదురుచూస్తున్నారు. టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ ఆసియా జట్లు గ్రూప్-ాలో ఉన్నాయి. భారత్ తన మొదటి మ్యాచ్‌లో అమెరికా (ఖూూ)ని ఓడించగా, నెదర్లాండ్స్‌తో జరిగిన తన మొదటి మ్యాచ్‌లో పాకిస్తాన్ విజయం సాధించింది. పాకిస్తాన్ నెక్ట్స్ మ్యాచ్ అమెరికాతో తలపడనుంది. భారత్ గురువారం నాడు తమ రెండో మ్యాచ్ నమీబియాతో ఆడనుంది. తమ మూడవ మ్యాచ్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు ఢీకొంటాయి. మైదానం బయట మాటల తూటాలు పేల్చుతున్న పాక్ జట్టు మ్యాచులో ఏం చేస్తుంది, ఎలాంటి ప్రదర్శన చేస్తుంది అనేది ఆసక్తికరంగా మారింది. టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్, పాకిస్తాన్ జట్ల పోరు 27వ మ్యాచ్ అవుతుంది. ఈ మ్యాచ్ ఆదివారం (ఫిబ్రవరి 15న) ఐసీసీ షెడ్యూల్ చేసింది.భారత్, పాక్ మధ్య మ్యాచ్ తటస్థ వేదికలో జరుగుతుంది. గత కొన్నేళ్లుగా పాక్ లో మ్యాచులు ఆడటం లేదు. అయితే ఐసీసీ ఈవెంట్లలో మాత్రం ×జజ ఈవెంట్స్‌లో భారత్ లో మ్యాచ్‌లు నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ తరువాత పాక్ జట్టు భారత్ రావడానికి నిరాకరిస్తోంది. భారత్ సైతం పాక్ తో స్వదేశంలో మ్యాచులకు సిద్ధంగా లేదు. టీ20 వరల్డ్ కప్ లో ఈ జట్లు తటస్థ వేదిక అయిన కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో జరుగుతుంది. ఈసారి పొట్టి ప్రపంచ కప్‌ను భారత్, శ్రీలంక జట్లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఫిబ్రవరి 15న టీ20 ప్రపంచ కప్‌లో మొత్తం 3 మ్యాచ్‌లు ఉన్నాయి. టీమిండియా, పాకిస్తాన్ మ్యాచ్ వర్సెస్ పాకిస్తాన్ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ 6:30 గంటలకు వేస్తారు. భారత్, పాక్ మ్యాచ్ కనుక వీకెండ్ అందులోనూ ఆదివారం వచ్చేలా ఐసీసీ షెడ్యూల్ చేసింది. ఈ మ్యాచ్ బ్రేక్ 10 సెకన్ల యాడ్ సైతం ఐసీసీకి కోట్లలో ఆదాయం సమకూరుస్తుంది. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో భారత్, పాకిస్తాన్ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ లైవ్ ఇస్తారు. రాత్రి 7 గంటలకు ఈ ఉత్కంఠభరిత పోరు ప్రారంభం కానుంది.







# రోహిత్, కోహ్లీలకు భారీ షాక్ ఇచ్చిన బీసీసీఐ

భారత క్రికెట్ నియంత్రణ మండలి 2025-26 సీజన్‌కు (అక్టోబర్ 1, 2025 నుండి సెప్టెంబర్ 30, 2026 వరకు) సంబంధించి టీమిండియా సీనియర్ పురుషులు, మహిళా క్రికెటర్ల వార్షిక కాంట్రాక్టులను సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఈసారి బోర్డు తన కాంట్రాక్ట్ విధానంలో అనూహ్య మార్పులు చేస్తూ సీనియర్ ఆటగాళ్లకు షాక్ ఇచ్చింది. ఈ ఏడాది బీసీసీఐ తీసుకున్న అత్యంత కీలక నిర్ణయం 'గ్రేడ్ ఏం' ) కేటగిరీని పూర్తిగా తొలగించడం. గత సీజన్ వరకు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలు ఈ టాప్ గ్రేడ్‌లో ఉండేవారు. అయితే, తాజా జాబితాలో దిగ్గజ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలను గ్రేడ్-బి కి తగ్గించారు. కారణం ఇదే: రోహిత్, కోహ్లీలు ఇప్పటికే టీ20 ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి, ప్రస్తుతం కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. మూడు ఫార్మాట్లలో ఆడే ప్లేయర్లకు మాత్రమే అత్యున్నత గ్రేడ్ ఇవ్వాలనే నిబంధనతో ఈ మార్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత కాంట్రాక్టుల్లో గ్రేడ్-ఏ అత్యున్నత కేటగిరీగా ఉంది. ఇందులో కేవలం ముగ్గురు ఆటగాళ్లకు మాత్రమే చోటు దక్కింది. టెస్టులు మరియు వన్డేలకు కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ బాధ్యతలు చేపట్టిన గిల్, గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందాడు. జస్ప్రీత్ బుమ్రా: స్టార్ పేసర్ బుమ్రా తన స్థానాన్ని నిలబెట్టుకున్నాడు.రవీంద్ర జడేజా: సీనియర్ ఆల్‌రౌండర్ జడేజా కూడా గ్రేడ్-ఏలోనే కొనసాగుతున్నారు. గ్రేడ్ల వారీగా ఆటగాళ్ల జాబితా:గ్రేడ్-బి: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, సూర్యకుమార్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్, కుల్దీప్ యాదవ్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, శ్రేయస్ అయ్యర్.గ్రేడ్-సి: తెలుగు ఆటగాళ్లు తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డితో పాటు అక్షర్ పటేల్, సంజు శాంసన్, రింకూ సింగ్, శివమ్ దూబే, అర్ష్‌దీప్ సింగ్, అభిషేక్ శర్మ వంటి 16 మందికి చోటు దక్కిందిస్టలో చోటు దక్కలేదు. మహిళా విభాగంలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ గ్రేడ్-ఏలో కొనసాగగా, అద్భుత ప్రదర్శన చేసిన జెమీమా రోడ్రిగ్స్ గ్రేడ్-బి నుండి గ్రేడ్-ఏకి ప్రమోషన్ పొందింది. గతేడాది 34 మందికి కాంట్రాక్టులు ఉండగా, ఈసారి ఆ సంఖ్యను 30 మందికి తగ్గించింది.

# యూఏఈపై 10 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ విజయం

టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్ జట్టు మరోసారి తన ఆటతీరుతో అదరగొట్టింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో కివీస్ ఓపెనర్లు టిమ్ సిఫర్ట్, ఫిన్ అలెన్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగి జట్టుకు 10 వికెట్ల భారీ విజయాన్ని అందించారు. చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా మంగళవారం జరిగిన ఈ పోరులో న్యూజిలాండ్ ఏకపక్షంగా ఆధిపత్యం చాటింది. ముందుగా టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. ఓపెనర్లు మహమ్మద్ వసీమ్, అలీషాన్ షరాఫు జట్టుకు మంచి ఆరంభం ఇచ్చారు. కివీస్ బౌలర్లకు చుక్కలు చూపించిన ఆ జోడీ పవర్‌ప్లేలోనే బౌండరీలు రాబట్టింది. ముఖ్యంగా వసీమ్ దూకుడుగా ఆడుతూ బౌలర్లపై ఒత్తిడి తెచ్చాడు. వసీమ్ 45 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో అజేయంగా 66 పరుగులు చేశాడు. షరాఫు 47 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 55 పరుగులు సాధించి అర్ధ శతకం పూర్తి చేశాడు. వీరిద్దరి భాగస్వామ్యంతో యూఏఈ గౌరవప్రదమైన స్కోరు సాధించింది. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినా చివరి ఓవర్లలో వేగంగా పరుగులు జోడించి 173 పరుగుల లక్ష్యాన్ని నిలబెట్టగలిగింది. 174 పరుగుల టార్గెట్‌తో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఓపెనర్లు మాత్రం ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశమివ్వలేదు. టిమ్ సిఫర్ట్, ఫిన్ అలెన్ ఇద్దరూ ఆరంభం నుంచే దాడి ధోరణి ప్రదర్శించారు. ఫోర్లు, సిక్సర్లతో బౌండరీల వర్షం కురిపిస్తూ స్కోరు బోర్డును వేగంగా నడిపించారు. సిఫర్ట్ కేవలం 42 బంతుల్లోనే 12 ఫోర్లు, 3 సిక్సర్లతో 89 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. మరోవైపు అలెన్ 50 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 84 పరుగులు సాధించాడు. ఇద్దరూ పోటీగా ఆడుతూ యూఏఈ బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చాటారు. సిఫర్ట్ 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, అలెన్ 27 బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. వీరిద్దరి మధ్య 175 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొంది. ఇది టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఏ వికెట్‌కైనా నమోదైన అత్యధిక భాగస్వామ్యం కావడం విశేషం. ఈ రికార్డు స్టాండ్‌తో మ్యాచ్‌ను ఏకపక్షంగా మార్చేశారు. కేవలం 15.2 ఓవర్లలోనే ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా లక్ష్యాన్ని ఛేదించి న్యూజిలాండ్ ఘన విజయం సాధించింది.వ యూఏఈ బౌలర్లలో లెఫ్ట్ హ్యాండ్ స్పిన్నర్ హైదర్ అలీ తప్ప మరెవరూ ప్రభావం చూపలేకపోయారు. ఎక్కువగా లెంగ్త్ బాల్స్ వేయడంతో కివీస్ బ్యాటర్లు వాటిని సులభంగా బౌండరీలకు తరలించారు. అలెన్ తన ఇన్నింగ్స్‌లో టీ20 అంతర్జాతీయాల్లో 100 సిక్సర్ల మైలురాయిని కూడా అందుకోవడం మరో ప్రత్యేకత. ఈ విజయంతో న్యూజిలాండ్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలిచి పాయింట్ల టేబుల్?లో తన స్థానం బలోపేతం చేసుకుంది. గత ఎడిషన్‌లో నిరాశపరిచిన కివీస్ ఈసారి మాత్రం గట్టి హెచ్చరికలు పంపుతున్నట్టు కనిపిస్తోంది.






# నమీబియాపై 7 వికెట్ల తేడాతో నెదర్లాండ్స్ విజయం

టీ20 వరల్డ్?కప్?లో నెదర్లాండ్స్? బోణీ కొట్టింది. ఢిల్లీ వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్?లో 7 వికెట్ల తేడాతో నెగ్గింది. నమీబియా నిర్దేశించిన 157 పరుగుల లక్ష్యాన్ని నెదర్లాండ్స్ 3 వికెట్లు కోల్పోయి 18 ఓవర్లలోనే ఛేదించింది. నెదర్లాండ్స్ బ్యాటర్లలో బాస్ డి లీడే (72 పరుగులు, 48 బంతుల్లో) హాఫ్ సెంచరీతో అదరగొట్టగా, కొలిన్ (32 పరుగులు), మైకెల్ లెవిట్ (28 పరుగులు) రాణించారు. నమీబియా బౌలర్లలో బెర్నాండ్, రుబెన్, జాన్ నికొల్ తలో 1 వికెట్ దక్కించుకున్నారు. ఆల్?రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన నెదర్లాండ్ ప్లేయర్ బాస్ డి లీడేకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.అంతకుముందు బ్యాటింగ్ చేసిన నమీబియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 156 పరుగులు చేసింది. జాన్ నికొల్ (42 పరుగులు) టాప్ స్కోరర్. జాన్ ఫ్రైలింక్ (30 పరుగులు), జేజే స్మిత్ (22 పరుగులు) రాణించారు. కెప్టెన్ ఎరాస్మస్ (18 పరుగులు, 9 బంతుల్లో) వేగంగా ఆడే క్రమంలో ఔటయ్యాడు. మిగిలిన బ్యాటర్లు స్టీన్?కాంప్ (6 పరుగులు), జేనె గ్రీన్ (9 పరుగులు), రుబెన్ (9 పరుగులు), లీచర్ (6 పరుగులు), విల్లెమ్ (4 పరుగులు) విఫలమయ్యారు. నెదర్లాండ్స్ బౌలర్లలో వాన్ బీక్, బాస్ డి లీడ్ చెరో 2, క్లాసిన్, ఆర్యన్ దత్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు.టీ20 వరల్డ్?కప్?లో నెదర్లాండ్స్?కు ఇది 11వ విజయం. అసోసియేటెడ్ (టెస్టు హోదా లేని జట్లు) జట్లలో అత్యధిక విజయాలు సాధించిన జట్టుగా నెదర్లాండ్స్ అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. ఈ లిస్ట్?లో నెదర్లాండ్స్? తర్వాత స్థానంలో స్కాట్లాండ్ ఉంది. ఆ జట్టు 8 విజయాలతో రెండో ప్లేస్?లో కొనసాగుతోంది.కాగా, ఈ ప్రపంచకప్ టోర్నమెంట్?లో నెదర్లాండ్స్ తొలి మ్యాచ్?లో విజయం అంచల దాకా వెళ్లింది. కొలంబో వేదికగా ఈ నెల 07న పాకిస్థాన్? ఢీ కొట్టిన నెదర్లాండ్స్? దాదాపు ఆ జట్టును ఓడించినంత పని చేసింది. ఆ మ్యాచ్?లో తొలుత బ్యాటింగ్ చేసిన నెదర్లాండ్స్ 19.5 ఓవర్లలో 147 ఆలౌట్ అయ్యింది. అయితే అనంతరం రెండో ఇన్నింగ్స్?లో మంచి బౌలింగ్?తో పాకిస్థాన్?ను నిలువరించింది. 24 బంతుల్లో 34 పరుగులు చేయాల్సిన దశలో సులువుగా పాక్ విజయం సాధిస్తుందని భావించారు. కానీ 17వ ఓవర్లో 1 పరుగే ఇచ్చి 1 వికెట్ తీశాడు లోగన్. దీంతో సమీకరణం 18 బంతుల్లో 33 పరుగులుగా మారింది. 18వ ఓవర్లోనూ 4 పరుగులే రావడంతో చివరి రెండు ఓవర్లలో పాక్? విజయానికి 29 పరుగులు అవసరం అయ్యాయి. దీంతో నెదర్లాండ్స్ సంచలనం చేయడం పక్కా అని భావించారు. కానీ, 19వ ఓవర్లో ఫహీమ్ అష్రఫ్ 3 సిక్స్?లు, ఒక ఫోర్?తో 24 పరుగులు బాది మ్యాచ్?ను తమవైపునకు తిప్పుకున్నాడు. ఆఖరి ఓవర్లో తొలి బంతికి సింగిల్, మూడో బంతికి ఫోర్ రావడంతో పాక్ నెగ్గింది. అలా గెలుపు అంచులదాకా వెళ్లిన నెదర్లాండ్స్ తృటిలో మిస్ చేసుకుంది. కానీ తాజా మ్యాచ్?లో ఎలాంటి పొరపాట్లు చేయకుండా చివరి దాకా కసిగా ఆడి విజయం సాధించింది. ఇక ఈ టోర్నీలో నెదర్లాండ్స్ తమ తదుపరి మ్యాచ్ ఈనెల 13న యూఎస్ఏతో తలపడాల్సి ఉంది.

# మైఖేల్ లీస్క్ కొత్త రికార్డు




స్కాటిష్ క్రికెటర్ మైఖేల్ లీస్క్ 2026 ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లో చరిత్ర సృష్టించాడు. ఇటలీతో జరిగిన మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో స్కాట్లాండ్ 73 పరుగుల తేడాతో విజయం సాధించింది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ చేతిలో ఓడిపోయిన స్కాట్లాండ్.. టోర్నమెంట్‌లో తొలి విజయం నమోదు చేసింది. లీస్క్ ఆల్ రౌండ్ ఆటతో ఆకట్టుకున్నాడు. టీ20 ప్రపంచ కప్‌లో తన జట్టు తొలిసారిగా 200 పరుగుల స్కోరును చేరుకోవడంలో సహాయపడ్డాడు. ఈ బ్యాట్స్‌మన్ 5 బంతుల్లో 22 పరుగులు చేశాడు. 2 ఫోర్లు, 2 సిక్సర్లు బాదాడు. అతను 440 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతను 4 వికెట్లు కూడా పడగొట్టాడు. కేవలం 17 పరుగులు మాత్రమే ఇచ్చాడు. తద్వారా లీస్క్ టీ20 ప్రపంచ కప్‌లో అత్యంత వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అది కూడా అద్భుతమైన స్ట్రైక్ రేట్‌తో దంచి కొట్టాడు. గతంలో, ఈ రికార్డు వెస్టిండీస్‌కు చెందిన డ్వేన్ స్మిత్ పేరిట ఉంది.



# విశ్వంభరకు ప్రత్యేకంగా టైటిల్ కార్డ్స్

మెగాస్టార్ చిరంజీవి, వశిష్ట కాంబినేషన్‌లో రాబోతున్న సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' సినిమాపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టైటిల్ కార్డ్స్ విషయంలో దర్శకుడు వశిష్ట తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన 'లియో' సినిమా తర్వాత యానిమేటెడ్ టైటిల్ కార్డ్స్ వేయడం అనేది ఒక ట్రెండ్‌గా మారిపోయిందన్న సంగతి తెలిసిందే, అయితే తన సినిమా కోసం ఆ రొటీన్ ఫార్ములాను ఫాలో అవ్వడం తమకు ఇష్టం లేదని వశిష్ట క్లారిటీ ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ ట్రెండ్‌ను బ్రేక్ చేస్తూ 'విశ్వంభర' కాన్సెప్ట్‌ను ప్రతిబింబించేలా ఏకంగా ఎనిమిది రకాల ప్రత్యేకమైన మెగాస్టార్ టైటిల్ కార్డ్ డిజైన్స్‌ను చిత్ర బృందం రూపొందించినట్లు తెలుస్తుంది. పంచభూతాల నేపథ్యంలో సాగే ఈ ఫాంటసీ అడ్వెంచర్‌లో ప్రతి టైటిల్ కార్డ్ ఒక ప్రత్యేకమైన ఎలిమెంట్‌ను ప్రేక్షకులకు పరిచయం చేయబోతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో, చిరంజీవి ఇమేజ్‌ను మరో లెవల్‌లో చూపిస్తూ ఈ కార్డ్స్ డిజైన్ చేయబడ్డాయి. కేవలం టైటిల్ కార్డ్స్ కోసమే దర్శకుడు ఇంతటి కసరత్తు చేశారంటే, వెండితెరపై సినిమా ఏ స్థాయి విజువల్ వండర్‌గా ఉండబోతుం దోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి కానుకగా విడుదల కానున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త సంచలనాలు సృష్టించడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జోర్డాన్‌లో డ్రాగన్ యాక్షన్ సీన్స్ షూటింగ్


టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్-డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కలయికలో తెరకెక్కుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్' సినిమాపై అభిమానుల్లో రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ జోర్డాన్‌లో జరుగుతోంది. అక్కడ ఎన్టీఆర్‌పై అత్యంత భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ఈ యాక్షన్ ఎపిసోడ్ పూర్తయిన వెంటనే ఓ స్పెషల్ సాంగ్‌ను షూట్ చేయనున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆ పాటలో ఎన్టీఆర్ స్టెప్స్‌తో పాటు హీరోయిన్ రుక్మిణీ వసంత్ గ్లామర్ ప్రధాన ఆకర్షణగా నిలవనుందని టాక్ వినిపిస్తోంది. ప్రశాంత్ నీల్ స్టైల్‌కు తగ్గట్టుగా ఈ సాంగ్‌ను కూడా గ్రాండ్ లెవల్‌లో తెరకెక్కించేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ పాట సినిమాకే హైలైట్‌గా నిలిచే అవకాశముంది. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయని యూనిట్ చెబుతోంది. ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఇది అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా నిలవాలని ప్రశాంత్ నీల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాడని సమాచారం. అందుకే స్క్రిప్ట్ దశలోనే ఆయన చాలా సమయం కేటాయించాడట. కథ, స్క్రీన్‌ప్లే, యాక్షన్ బ్లాక్స్ అన్నింటినీ అత్యంత జాగ్రత్తగా ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మ్యూజిక్ డైరెక్టర్ రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఆయన సంగీతం ఇప్పటికే ప్రశాంత్ నీల్ సినిమాలకు భారీ ప్లస్ పాయింట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ నటుడు అనిల్ కపూర్ కీలక పాత్రలో కనిపించనుండటం మరో ప్రత్యేకత. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న 'డ్రాగన్' సినిమాను ఈ ఏడాది జూన్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయాలని చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది.



# కొచ్చెడైయాన్ నిర్మాతకు మద్రాస్ హైకోర్టు నోటీసులు

## యాడ్ బ్యూరోకు రెండున్నర కోట్లు చెల్లించాలని ఆదేశం

చెక్ బౌన్స్ కేసులో 'కొచ్చడైయాన్' సినిమా (తెలుగులో 'విక్రమసింహ') నిర్మాతకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. యాడ్ బ్యూరో సంస్థకు నాలుగు వారాల్లో రూ.2.5కోట్లు చెల్లించాలని లేదంటే ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాలని ఆదేశించింది. రజనీకాంత్ కథానాయకుడిగా ఆయన కుమార్తె సౌందర్య దర్శకత్వంలో 2014లో వచ్చిన 3డీ మోషన్ క్యాప్చర్ మూవీ 'కొచ్చడైయాన్'. దీపిక పదుకొణె కథానాయిక. ఈ సినిమా నిర్మాణ పనులకు బెంగళూరుకి చెందిన యాడ్ బ్యూరో అడ్వర్టైజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి మీడియా వన్ గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ లిమిటెడ్ డైరెక్టర్లలో ఒకరైన మురళీమనోహర్ రుణం తీసుకున్నారు. తిరిగి చెల్లింపుల్లో భాగంగా 2014లో మురళీమనోహర్ యాడ్ బ్యూరో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అబిర్ చంద్ నహర్‌కు రూ.5 కోట్ల చెక్ ఇచ్చారు. అది బౌన్స్ కావడంతో ఆయన కోర్టును ఆశ్రయించారు. మొదట ఈ కేసులో మురళీ మనోహర్‌కు ట్రయిల్ కోర్టు ఆరు నెలలు జైలు శిక్ష విధించింది. ఈ తీర్పును సవాలు చేస్తూ ఆయన మద్రాసు హైకోర్టును ఆశ్రయించారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఇచ్చిన గడువులోపు యాడ్ బ్యూరో అడ్వ్టంల్గ÷జింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.2.5 కోట్లు చెల్లించాలని లేదంటే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆదేశించింది.



# బాలీవుడ్‌లోకి కిరణ్ అబ్బవరం

టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం తన కెరీర్‌లో మరో భారీ అడుగు వేయబోతున్నారు. 'క' చిత్రంతో పాన్-ఇండియా స్థాయిలో తన సత్తా చాటిన కిరణ్, ఇప్పుడు బాలీవుడ్ ప్రముఖ నిర్మాత ప్రేరణ అరోరా నిర్మాణంలో ఒక భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు సంతకం చేసినట్లు తెలుస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని జీ స్టూడియోస్ అధినేత ఉమేష్ బన్సాల్‌తో కలిసి ప్రేరణ అరోరా అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించనుండగా, కీర్తన్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ సంస్కృతి మరియు పురాణాల నేపథ్యంలో సాగే ఒక అద్భుతమైన మైథాలజీ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్‌గా ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమా కోసం మేకర్స్ సరికొత్త ప్రపంచాన్ని సృష్టించబోతున్నారు. గ్రాండ్ విజువల్స్ మరియు హై టెక్నికల్ వాల్యూస్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ చిత్రం రూపొందనుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి సెప్టెంబర్ నెల నుండి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించాలని చిత్ర బృందం నిర్ణయించినట్లు సమాచారం. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం బాలీవుడ్ లేదా టాలీవుడ్‌కు చెందిన ఒక అగ్ర నటిని హీరోయిన్‌గా ఎంపిక చేసే పక్రియలో చిత్ర యూనిట్ ఉంది.భక్తి, భావోద్వేగాలు, డ్రామా మరియు హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌ల కలయికతో ఈ కథ ఉండబోతోందని, ప్రేక్షకులకు ఇది ఒక సరికొత్త దృశ్యకావ్యాన్ని అందిస్తుందని నిర్మాతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. సినిమా టైటిల్, దర్శకుడు మరియు ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను మేకర్స్ త్వరలోనే అధికారికంగా వెల్లడించనున్నారు. 'క' సినిమా విజయంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన కిరణ్ అబ్బవరం, ఈ గ్లోబల్ ప్రాజెక్ట్‌తో బాక్సాఫీస్ వద్ద తనదైన ముద్ర వేయాలని సిద్ధమవుతున్నారు.

# వారణాసిలో ప్రియాంక పాత్ర

## రాజమౌళి సినిమాలంటే ఇష్టమన్న నిక్

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా నటిస్తోన్న చిత్రం 'వారణాసి'లో ప్రియాంక చోప్రా.. మందాకిని అనే ప్రధాన పాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ప్రియాంక ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడంపై ఆమె భర్త నిక్ జోనస్ మొదటిసారి స్పందించారు. ఈ సినిమా గురించి ఓ హాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. తను 14 నెలల నుంచి ఓ సినిమా షూటింగ్‌లో బిజీగా ఉంది. 'ఆర్ఆర్ఆర్' లాంటి గొప్ప చిత్రాన్ని రూపొందించిన రాజమౌళి దీన్ని రూపొందిస్తున్నారు. ఆయన నుంచి వస్తోన్న మరో భారీ చిత్రమిది. అద్భుతంగా ఉండనుందని నమ్ముతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిక్ భారతీయ చిత్రాల గురించి మాట్లాడారు. తనకు ఇండియన్ సినిమాలు అంటే ఎంతో ఇష్టమన్నారు. గొప్ప చిత్రాలు ఉన్నాయని కొనియాడారు. భారతీయ సంగీతమన్నా అభిమానమన్నారు. భారత్‌లో ఉమ్మడి కుటుంబవ్యవస్థ ఉందని అది తనకు చాలా ఇష్టమన్నారు. ఏదైనా వేడుక జరిగినప్పుడు అందరూ కలిసి సరదాగా ఉంటారని తెలిపారు. 'వారణాసి' విషయానికొస్తే.. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఈ మూవీ 2027 ఏప్రిల్ 7న విడుదల కానుంది.






# ఐశ్వర్య రాజేశ్ ఓటీటీ సినిమాల్లో క్రేజ్ తగ్గని క్రైమ్ థ్రిల్లర్!

తమిళంలో రూపొందిన 'ప్లాన్ బి'

క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో సాగే కథ

ఇంట్రెస్టింగ్ గా అనిపించే ట్విస్ట్

2021లోనే విడుదలైన సినిమా

అయినా చూడాలనిపించే కంటెంట్



అటు తమిళంలోను .. ఇటు తెలుగులోను ఐశ్వర్య రాజేశ్ కి మంచి క్రేజ్ ఉంది. ఓటీటీలలో ఐశ్వర్య రాజేశ్ సినిమాలను మళ్లీ మళ్లీ చూసేవారున్నారు. ఆమె ఎంచుకున్న కథలు .. పాత్రలు .. ఆ పాత్రలలో ఆమె జీవించే విధానమే అందుకు కారణమని చెప్పుకోవాలి. అలా ఆమె చేసిన సినిమాలలో ఓటీటీ వైపు నుంచి ఎక్కువ ఆదరణ పొందినవిగా ఫర్హానా .. డ్రైవర్ జమున .. సొపన సుందరి .. రన్ బేబీ రన్ కనిపిస్తాయి.అయితే వాటి సరసనే కనిపించే మరో సినిమాగా 'థిట్టమ్ ఇరాండు' గురించి చెప్పుకోవచ్చు. 'థిట్టమ్ ఇరాండు' అంటే రెండో వ్యూహం అనే అర్థం ఉంది. అందువల్ల 'ప్లాన్ బి' అనే టైటిల్ తోను ఈ సినిమా ఓటీటీలో కనిపిస్తోంది. తెలుగులోనూ అందుబాటులో ఉంది. ఈ సినిమాలో పోలీస్ ఆఫీసర్ గా ఐశ్వర్య రాజేశ్ కనిపిస్తుంది. 2021లో రూపొందిన ఈ సినిమాను, క్రైమ్ థ్రిల్లర్ లను ఇష్టపడేవారు ఓటీటీలో సెర్చ్ చేసి మరీ చూడొచ్చు. కథలోకి వెళితే .. పోలీస్ ఆఫీసర్ 'అధీర' కొత్తగా ఆ సిరీకి వస్తుంది. డ్యూటీలో చేరిన తొలి రోజులలోనే, ఆమె చిన్ననాటి స్నేహితురాలు దీపాసూర్య అదృశ్యమవుతుంది. ఆ తరువాత కాలిపోయిన ఒక కారులో ఆమె మృతదేహం దొరుకుతుంది. ఆమె భర్త కిశోర్ తమకి శత్రువులెవరూ లేరని అధీరాతో చెబుతాడు. ఈ మిస్టరీని అధీరా ఎలా ఛేదిస్తుంది? అనేది కథ. ఆడియన్స్ గెస్ చేయని ట్విస్ట్ తో సాగే ఈ సినిమాను ఒకసారి ట్రై చేయవచ్చు.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656